


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 23-09-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 13 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## మారితేనే మంచిరోజులు..!

### ఐరాస సర్వప్రతినిధి సభలో మోదీ కీలక వ్యాఖ్యలు



దిల్లీ : ఏ లక్ష్యాలతో అయితే ఐక్యరాజ్య సమితి(ఐరాస) పురుడు పోసుకుందో వాటిని ఇంకా పూర్తి స్థాయిలో సాధించలేకపోయిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇప్పటికే సంస్థ 'విశ్వసనీయత సంక్షోభం'లో పడుతోందని.. దాన్ని అధిగమించాలంటే నేటి ఆధునిక సవాళ్లకు అనుగుణంగా సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఐరాస సర్వప్రతినిధి సభ 75వ వార్షిక సమావేశాల్లో వర్చువల్‌గా పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ)లో జనవరి నుంచి భారత్ తాత్కాలిక సభ్యదేశంగా చేరనుంది. రెండేళ్ల పాటు ఆ హోదాలో కొనసాగనుంది. మరోవైపు భారత్‌కు శాశ్వత సభ్యదేశ హోదా ఇవ్వాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కీలక సమావేశంలో మోదీ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నేటి ప్రపంచ వైవిధ్యతకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ గళం వినిపంచే అవకాశం కల్పించాలని మోదీ అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో అన్ని దేశాలతో కలిసి పనిచేసేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. 75 ఏళ్ల క్రితం యుద్ధ భయాలతో ప్రపంచమంతా వణికిపోతున్న సమయంలో ఐరాస ఆశాకిరణంగా ఉద్భవించిం దన్నారు. మొట్టమొదటిసారి యావత్తు ప్రపంచ సంక్షేమం కోసం ఓ సంస్థ ఏర్పాటైందని గుర్తుచేశారు. కానీ, నాటి లక్ష్యాలు, వ్యవస్థలతో నేటి ఆధునిక సవాళ్లను ఎదుర్కోవడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. భారత సిద్ధాంతమైన 'వసుదైక కుటుంబం' స్ఫూర్తిని తలపించే ఐరాస లక్ష్యానికి మద్దతుగా నిలుస్తూ సంస్థ వ్యవస్థాపక సభ్య దేశంగా భారత్ సంతకం చేసిందని గుర్తుచేశారు.

తరువాయి 2లో..

## అమిత్‌షాతో వైఎస్ జగన్ భేటీ..

## కీలక విషయాలపై చర్చ



అమరావతి/న్యూఢిల్లీ : కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న జగన్ కొద్దిసేపటి క్రితమే షాను కలిసి పలు కీలక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా కరోనా నుంచి కోలుకున్న షా ఆరోగ్య పరిస్థితి గురించి జగన్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏపీలో పరిస్థితులపై హోం మంత్రికి నిశితంగా సీఎం వివరించారు. ముఖ్యంగా.. ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు, మూడు రాజధానాలు, పెండింగ్ నిధుల విడుదలతో పాటు పలు విషయాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. మరీ ముఖ్యంగా.. అంతర్వేది ఘటన, అమరావతి భూ కుంభకోణం, ఫైబర్ నెట్ కుంభకోణాలపై సీబీఐ దర్యాప్తు అంశాలను కూడా సీఎం జగన్.. షా దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, పెండింగ్ అంశాలపై అమిత్ షాకు విజ్ఞాపన పత్రాన్ని జగన్ అందజేశారు. జగన్ వెంట ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, బాలశౌరి ఉన్నారు. కాగా.. షాతో భేటీ అనంతరం ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులతో జగన్ భేటీ కానున్నట్లు తెలియవచ్చింది. ఇవాళ రాత్రి జగన్ అక్కడే బస చేసి బుధవారం ఉదయం జగన్ ఏపీకి తిరుగుపయనం కానున్నారు.

## ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు!



అమరావతి: ఏపీ టీడీపీ కొత్త కమిటీపై కసరత్తు పూర్తి అయ్యింది. రాష్ట్రంలో టీడీపీ గళాన్ని బలంగా వినిపిస్తున్న సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అచ్చెన్నాయుడికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించేందుకు ఆ పార్టీ అధిష్ఠానం సిద్ధమైనట్టు సమాచారం. ఈ నెల27న అధికారికంగా ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కళా వెంకట్రావు ఉన్నారు. ఆయన స్థానంలో మళ్లీ బీసీకే పట్టం కట్టనున్నారు. పార్టీ కొత్త కమిటీలను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు

తరువాయి 2లో..

## విశాఖలో ట్రిపుల్ ఐటీని నెలకొల్పాలి

### న్యాయశాఖ మంత్రికి విజయసాయి రెడ్డి విజ్ఞప్తి

### 'ఏపీలో ఫోరెన్సిక్ వర్శిటీ ఏర్పాటు పరిశీలించాలి'



న్యూఢిల్లీ: అత్యధిక జనాభా కలిగి పరిపాలనా రాజధాని కాబోతున్న విశాఖలో ట్రిపుల్ ఐటీని నెలకొల్పాలని రాజ్యసభలో కేంద్ర విద్యాశాఖ మంత్రికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఏయూలో తాత్కాలిక భవనాల్లో పనిచేస్తున్న ఐఐఎంకు శాశ్వత భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ పరిపాలనా రాజధాని నగరం అయిన విశాఖపట్నంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్) బెంచ్‌ను ఏర్పాటు చేయవలసిందిగా రాజ్యసభ జీరో అవర్‌లో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి కేంద్ర న్యాయశాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు వ్యవహారాల్లో తలెత్తే వివాదాలు, ఫిర్యాదులను పరిష్కరించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 323 (ఏ) కింద ప్రతి రాష్ట్రంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్స్ బెంచ్ ఏర్పాటు జరుగుతుందని విజయసాయి రెడ్డి చెప్పారు. దురదృష్టవశాత్తు రాష్ట్ర విభజన తర్వాత ఇప్పటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో క్యాట్ ఏర్పాటు జరగలేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 50 వేల మందికి పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పని చేస్తున్నారు. అందులో 60 శాతం మంది విశాఖపట్నంలోనే పని చేస్తున్నారు. కానీ రాష్ట్రంలో క్యాట్ బెంచ్ లేనందున పిటిషనర్లు తమ వివాదాల పరిష్కారం కోసం పొరుగు రాష్ట్రంలోని హైదరాబాద్‌కు ప్రయాణం చేవస్తోంది. వ్యయ ప్రయాసలతో కూడిన ప్రయాణాల వలన ఉద్యోగులు చాలా అసౌకర్యానికి గురవుతున్నారని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. (భూ దోపిడీపై నిగ్గు తేల్చండి) విశాఖపట్నంలో స్టీల్ ప్లాంట్, షిప్ యార్డ్, కస్టమ్స్, పోర్టు, డ్రెడ్జింగ్ కార్పొరేషన్, రైల్వేస్, ఎయిర్‌పోర్ట్, హెచ్‌పీసీఎల్, ఎల్ఐసీ వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలలో వేలాది మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. అందువలన ఉద్యోగుల సౌలభ్యం కోసం చైర్మన్, సభ్యులతో కూడిన క్యాట్ బెంచ్‌ను విశాఖపట్నంలో నెలకొల్పవలసిందిగా విజయసాయి రెడ్డి న్యాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

గుజరాత్‌లో మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఫోరెన్సిక్ యూనివర్శిటీ ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని వైఎస్సార్ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యులు విజయసాయి

తరువాయి 2లో..

## అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు ఉండాలి

### 'వికసిత వికాస్' పేరుతో... వికసించే ఆంధ్రాగా తీర్చిదిద్దేలా ఈ పదాధికారుల సమావేశం స్వీకరిస్తుంది అని భావిస్తున్నాను'

### పార్టీ బలోపేతంపై సోము వీర్రాజు దిశా నిర్దేశం



విజయవాడ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా సోము వీర్రాజు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంగళవారం తొలిసారి బీజేపీ రాష్ట్ర పదాధికారుల, జిల్లాల అధ్యక్షులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై సోము వీర్రాజు దిశానిర్దేశం చేశారు. ఈ భేటీలో పార్టీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు పాల్గొన్నారు. సోము వీర్రాజు మాట్లాడుతూ.. 'బీజేపీ ఒక లక్ష్యాన్ని పెట్టుకుని ఏపీలో పని చేస్తుంది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడంతో పాటు, అభివృద్ధి లక్ష్యంగా మనం పని చేస్తున్నాం. వాజ్‌పేయి ఆధ్వర్యంలో 'సమృద్ భారత్' పేరుతో అభివృద్ధి చేశారు. మనం 'సమృద్ ఆంధ్ర' పేరుతో ముందుకు సాగుతాం. అనేక రకాల కోణాల్లో ఏపీ అభివృద్ధి చెందాలనేదే బీజేపీ ఆలోచన. సురక్ష ఆంధ్రప్రదేశ్ పేరుతో దేశంలోనే ఆదర్శంగా ఉండేలా ఏపీని తయారు చేస్తాం. 'వికసిత వికాస్' పేరుతో... వికసించే ఆంధ్రాగా తీర్చిదిద్దేలా

తరువాయి 2లో..

## రైతుల కోసమే సీఎం జగన్ నిర్ణయం



నెల్లూరు : రైతుల ప్రయోజనం కోసమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి తెలిపారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు మద్దతు ఇచ్చినట్లు వెల్లడించారు. నెల్లూరులో రైతులపై పెట్టిన కేసులను రద్దు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది నుంచి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జాయింట్ కలెక్టర్‌ను నోడల్ అధికారిగా నియమించి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. జిల్లాలోని గోదాములలోని బియ్యాన్ని ఇతర జిల్లాలకు పంపుతున్నామన్నారు. ధాన్యం కొనుగోలు గడువును పెంచేందుకు ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కృషి చేశారని, కేంద్ర బృందం పర్యటన తర్వాత పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు..

## మహిళల అభ్యున్నతే ధ్యేయం

### వట్టిచెరుకూరులో 'వైఎస్సార్ ఆసరా' చెక్కులు పంపిణీ చేసిన మంత్రి


గుంటూరు: మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని హోంమంత్రి మేకతోటి సుచరిత అన్నారు. మంగళవారం వట్టిచెరుకూరులో 'వైఎస్సార్ ఆసరా' కార్యక్రమంలో పాల్గొన్న సుచరిత.. డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ జగన్ తన పాదయాత్ర సమయంలో మహిళల కష్టాలు స్వయంగా చూశారని, అందుకే ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్ చేయూత, ఆసరా, పావలా వడ్డీ, ఇలా అనేక పథకాలు మహిళల అభ్యున్నతికి

తరువాయి 2లో..





## సచివాలయ పరీక్షలకు
# 72శాతం మంది అభ్యర్థులు హాజరు
### జిల్లా కలెక్టర్ జె.నివాస్



శ్రీకాకుళం : మంగళవారం జరిగిన గ్రామ/వార్డు సచివాలయ పోస్ట్ ల పరీక్షలకు 72 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు జిల్లా కలెక్టర్ జె.నివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు 13 కేంద్రాలలో జరిగాయని, మొత్తం 2610 మంది అభ్యర్థులు హాజరు కావలసి వుండగా 1879 మంది అభ్యర్థులు హాజరైనారని, 731 మంది అభ్యర్థులు గైర్హాజరైనారని తెలియచేసినారు. ఈ రోజు పరీక్షలకు హాజరైన వారిలో ఇద్దరు కోవిడ్ పేషెంట్లు వున్నట్లుగా జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు.

# కోవిడ్ నియంత్రణ పై శిక్షణ




విశాఖపట్నం : సమత కళాశాల ఎన్.ఎస్.ఎస్ మరియు యూనిసెఫ్ ఆధ్వర్యంలో కోవిడ్ నివారణపై వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా "రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ఇన్ విశాఖపట్నం సిటీ" అనే ప్రాజెక్ట్ నిర్వహణలో భాగంగా 24 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కోవిడ్ నియంత్రణపై మరియు గర్భిణీ స్త్రీలు వృద్ధులు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వారు కరోనా బారిన పడకుండా తగు సలహాలు, సూచనలు ఇచ్చి వారిని చైతన్యవంతులను చేయడమే ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం సుమారు ఆరు నెలల కాలపరిమితిలో 24 మంది వాలంటీర్లు మురికివాడలు మరియు జన రద్దీ ప్రాంతాలు సందర్శించి శిక్షణలో నేర్చుకున్న విషయాలను ఆయా ప్రాంతాల్లో తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. శ్రీనివాసరావు గారు మరియు ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ జి .వెంకటేశ్వర రావు, డాక్టర్. బి. రాజేష్ కుమార్, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహం నందు ప్రవేశంనకు
# దరఖాస్తులు ఆహ్వానం

శ్రీకాకుళం : విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమశాఖ, శ్రీకాకుళం వారి ఆద్వర్యములో శ్రీకాకుళంలో చలన సంబంధ, బధిర మరియు అంధ విభిన్న ప్రతిభావంతులైన బాలికల కొరకు వసతి గృహం నడపబడుచున్నది. 2020-2021 విద్యా సంవత్సరమునకు గాను సదరు వసతిగృహము నందు ప్రవేశమునకు గాను ధరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి. ఈ వసతిగృహము నందు 1వ తరగతి నుండి 10 తరగతి ఆపై తరగతుల వరకు చదువుచున్న విద్యార్థులకు మరియు పోటీ పరీక్షలకు శిక్షణ పొందుచున్న మరియు ఉపాధి శిక్షణ పొందుతున్న విభిన్న ప్రతిభావంతులైన బాలికలకు శిక్షణా కాలములో వసతిగృహము నందు వసతి కల్పించబడుచున్నది. వసతిగృహము నందు వసతి పొందుచున్న విద్యార్థిలను ఉచితముగా పాఠ్య పుస్తకములు, నోట్ బుక్స్ సంవత్సరమునకు నాలుగు జతలు యూనిఫారమ్ లు మరియు కాస్మోటిక్ చార్జీలకు మొదలగు సదుపాయములు కల్పించబడుచున్నవి. ఈ క్రింది నమూనాలో ధరఖాస్తు (దృవపత్రముల నఖలు జతచేయవలెను) చేసుకొనవలసినదిగా కోరడమైనది. 1. విద్యార్థి పేరు మరియు చదువు 2.తల్లి తండ్రి చిరునామ మరియు ఫోన్ నెం. 3. వికలాంగత్వ శాతం మరియు స్వభావము (40% పైబడిన (సదరం) వైద్యదృవపత్రము) 4. ఆధార్ మరియు రేషన్ కార్డు పై పూర్తి చేసిన ధరఖాస్తును ఈ క్రింది చిరునామాకు పోస్టు ద్వారా లేదా నేరుగా గాని లేదా ఈ మెయిల్ ద్వారా గాని పంపించవలసినదిగా కోరుచున్నాము. సహాయ సంచాలకులు వారి కార్యాలయము, విభిన్న ప్రతిభా వంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమశాఖ, డి.ఆర్. డి.ఎ. కాంప్లెక్స్, శ్రీకాకుళం, పోన్ నెం.08942-240519 మరియు సెల్ నెం.9494593926, ఈ మెయిల్ ఐడి addwskim @gmail.com కావున అర్హత గల విభిన్న ప్రతిభావంతులైన బాలికలు పైన తెల్పిన విభిన్న ప్రతిభావంతుల బాలికల వసతి గృహము నందు ప్రవేశము కొరకు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా వారి తల్లి తండ్రులు మరియు ఇతర స్వచ్చంచ సంస్థలను కోరుచున్నాము.

# మహిళా సంక్షేమానికి పెద్దపీట

కొత్తూరు : మహిళా సంక్షేమానికి పెద్దపీట వేయడమే సీఎం జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని నేతాజీనగర్‌కాలనీలో వైఎస్ఆర్ చేయూత పథకంలో మహిళలకు మంజూరైన రుణాల్ని అందించారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పథకాలను సద్వినియోగం చేసుకొని, స్వశక్తిపై ఎదగాలని మహిళలను కోరారు. రూ.21 లక్షలతో కంతమానుగూడ గ్రామానికి నిర్మించిన సీసీ రోడ్డుని ప్రారంభించారు. ఎంపీడీవో స్వరూపారాణి, వెలుగు ఏపీఎం రామమూర్తి, సీసీ ఆరుణజ్యోతి, బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, వైకాపా నాయకులు సారిపల్లి ప్రసాదరావు, చల్లంనాయుడు, నందకుమార్ పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మారితేనే మంచిరోజులు..!

మెరుగైన స్థితిలో ఉందని కొనియాడారు. అలాగే సంస్థ తరపున ప్రపంచవ్యాప్తంగా శాంతిస్థాపన కోసం కృషి చేస్తూ అమరులైన వారికి నివాళులర్పించారు.

పరోక్షంగా అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు పెరిగిన ప్రాముఖ్యతను సర్వప్రతినిధి సభలో మోదీ ప్రతిబింబించారు. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం ప్రాతిపదికను ఏర్పాటు చేసే ప్రయత్నం చేశారు. అలాగే చైనా వంటి వ్యతిరేక శక్తులు తమ వీటో అధికారంతో భారత్‌ను పలు సందర్భాల్లో అడ్డుకుంటున్న విషయం తెలిసిందే. మసూద్ అజార్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదిగా గుర్తించడంలో పలుసార్లు తమ వీటో అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ మోకాలడ్డింది. అలాగే ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్‌పై ఆర్థిక చర్యల కార్యదళం(ఎఫ్ఏటీఎఫ్) కఠిన ఆంక్షలు విధించకుండా అడ్డుకుంటోంది. ఇవన్నీ భారత్‌కు చికాకు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐరాసలో తగిన ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా చైనా దుర్బుద్ధికి చెక్ పెట్టొచ్చని భారత్ భావిస్తోంది. భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాలైన అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఇప్పటికే భారత్‌కు ఆ హోదా కల్పించడానికి సుముఖత వ్యక్తం చేశాయి. ఒక్క చైనా మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేస్తూ వస్తోంది.

## విశాఖలో ట్రిపుల్ ఐటీని నెలకొల్పాలి

రెడ్డి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాజ్యసభలో నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్శిటీ బిల్లుపై జరిగిన చర్చలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే తొలిసారిగా గుజరాత్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్శిటీ ఏర్పాటును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన స్వాగతించారు. దేశంలో నేరాలు జరిగే తీరు, నేర దర్యాప్తు, నేరాల వెనుక కారణాలను విశ్లేషించడంలో ఇలాంటి యూనివర్శిటీ ప్రముఖ పాత్ర పోషించగలవని అన్నారు. అయితే నేరాలు కేవలం ఒక రాష్ట్రానికే పరిమితం కానందున పోలీసుల నేర పరిశోధనలో సహకరించేందుకు దేశంలోని ప్రతి రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఇలాంటి వర్శిటీ వలన ఫోరెన్సిక్ సైన్సెస్‌లో స్పెషలిస్టులు తయారవుతారని చెప్పారు. హైదరాబాద్‌లో అత్యంత అధునాతనమైన ఫోరెన్సిక్ లేబరేటరీ ఉన్నందున ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఫోరెన్సిక్ యూనివర్శిటీ ఏర్పాటు చేసే ప్రతిపాదనను పరిశీలించాలని ఆయన కేంద్ర హోం మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా అచ్చెన్నాయుడు!

ప్రకటించనున్నారు.

ఈఎస్ఐ కేసులో అచ్చెన్న జైలుకు కూడా వెళ్లిన విషయం తెలిసిందే. సుమారు 70 రోజులు జైల్లో ఉన్నారు. తనను అక్రమంగా ఇరికించారని ... ప్రజల తరపున గట్టిగా వాయిస్ వినిపిస్తున్నందుకే కేసులు బనాయించారని అచ్చెన్న పోరాడుతున్న విషయం తెలిసిందే.

## అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు ఉండాలి

ఈ పదాధికారుల సమావేశం స్వీకరిస్తుంది అని భావిస్తున్నాను' అన్నారు సోము వీర్రాజు. 'అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు ఉండాలి. ఏపీలో 24 గంటలూ విద్యుత్‌ని తీసుకువచ్చాం. కోటి నలభై లక్షల గృహాల్లో కరెంట్ కోత అనేది లేదు. అదే బీజేపీ మంచి పాలనకు నిదర్శనంగా నిలుస్తుంది. నిర్విరామమైన కార్యక్రమాలు, పోరాటాలతో ముందుకు సాగుదాం. పార్లమెంటులో మోదీ తీసుకువచ్చిన వ్యవసాయ బిల్లు రైతులకు వరం. స్వామినాధన్ సిఫార్సులను ఈ బిల్లు ద్వారా అమలు చేయవచ్చు. రైతు తాను పండించిన పంట అమ్ముకునే అవకాశాన్ని మోదీ కల్పించారు. సినిమాల్లో చూసిన రైతు స్వేచ్ఛకు మోదీ నిజంగా చట్ట బద్దత కల్పించి చూపారు. గతంలో కంటే రైతుకు గిట్టుబాటు ధర కూడా రెట్టింపు వస్తుంది' అని సోము వీర్రాజు తెలిపారు.

**మహిళల అభ్యున్నతే ధ్యేయం**

ఉపయోగపడు తున్నాయని తెలిపారు. ఆనాడు దివంగత మహానేత వైఎస్సార్.. మహిళలను లక్షాధికారిగా చూడాలని కలగన్నారని, నేడు ఆయన తనయుడు వైఎస్ జగన్ నిజం చేసి చూపిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 30 లక్షల ఇళ్ల పట్టాలను త్వరలోనే మహిళల పేరు మీద పంపిణీ చేయనున్నామని మంత్రి సుచరిత వెల్లడించారు.

# ఖరీఫ్ నాటికి 200 పిపిసిలు : సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్



శ్రీకాకుళం : జిల్లాలో ఖరీప్ నాటికి 200 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటుచేయాలని, ఇందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ - 2020 ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసే వెలుగు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా కేంద్ర మార్కెటింగ్ సంస్థ, గిరిజన సహకార సంస్థలు ఈ ఖరీఫ్ నాటికి ఈ సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ ఏడాది ఖరీఫ్ నాటికి 200కు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు చేయాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నట్లు చెప్పారు. అలాగే ఖరీఫ్-2020లో వరి సాదారణ రకం కనీస మద్ధతు ధర క్వింటాకు రూ. 1868/-లు, గ్రేడ్ ఏ రకానికి క్వింటాకు రూ.1888/-లు రైతులకు అందించడం ప్రాధమిక ఉద్దేశ్యమని జె.సి స్పష్టం చేసారు. రైతులకు గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ ఆలోచన అని, ఆ దిశగా అధికారులు పనిచేయాలని కోరారు. జిల్లాలో వ్యవసాయోత్పత్తులు ఈ ఖరీఫ్ నాటికి పెరిగే అవకాశం ఉన్నందున వాటిని దృష్టిలో ఉంచుకొని ధాన్యం సేకరణ కేంద్రాలు (పి.పి.సి)ను ఏర్పాటుచేయాలని అన్నారు. జిల్లాలో 200కు పైగా ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇందుకోసం వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారిలతో ఒక కమిటీని ఏర్పాటుచేస్తున్నట్లు జె.సి తెలిపారు. ఈ కమిటీ జిల్లాలో 200కు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం తుదినిర్ణయం తీసుకొని, వాటిని రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని రైసు మిల్లుల స్థితిగతులను పరిశీలించి, నివేదికను తమకు అందజేయాలని పౌర సరఫరాల శాఖ ఉప తహశీల్దారులను జె.సి ఆదేశించారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ను నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేస్తున్నందున సార్టెక్స్ మెషీన్స్ ఏర్పాటుచేయాలని జె.సి కోరారు. జిల్లాలోని ఎఫ్.సి.ఐ గొడాములలోని బియ్యాన్ని త్వరగా ఖాళీ చేసి నవంబర్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లాలో ఇ-క్రాప్ బుకింగ్ శత శాతం పూర్తికావాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్ ను జేసీ ఈ సందర్భంగా ఆదేశించారు.



ఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీ చేరుకున్న ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఢిల్లీ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని స్వాగతం పలుకుతున్న విశాఖ ఎంపీ ఎం వి వి సత్యనారాయణ

# స్వచ్ఛంధ సంస్థలు ఉన్నతస్థాయికి ఎదగాలి

**- జిల్లా కలెక్టర్ జె.నివాస్**



శ్రీకాకుళం : నాబార్డ్ అందించే ప్రోత్సాహం, ఆర్థిక సహాయంతో జిల్లాలోని స్వచ్ఛంధ సంస్థలు ఆయా రంగాల్లో ఎంతో ఉన్నతస్థితికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ యన్.జి.ఓలకు పిలుపునిచ్చారు. నూతన కేంద్రీకృత ప్రాయోజిత పథకాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలుచేయడంపై జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత జిల్లాలోని స్వచ్ఛంధ సంస్థలు ద్వారా చేపడుతున్న పథకాల వివరాలు తెలుసుకున్న ఆయన జిల్లాలో మరిన్ని నూతన కార్యక్రమాలను చేపట్టి ఉపాధికల్పిస్తూ ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం నాబార్డ్ ద్వారా అందించే నూతన కేంద్రీకృత ప్రాయోజిక పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ పథకం క్రింద అధిక మొత్తంలో రుణాలను పొందవచ్చని, తద్వారా మీ సంస్థల ద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. రుణాలను అన్ని జాతీయ బ్యాంకుల ద్వారా పొందే అవకాశం ఈ పథకం ద్వారా కల్పించబడిందని, రుణాల చెల్లింపునకు గరిష్ట పరిమితిని కూడా పెంచిన సంగతిని కలెక్టర్ గుర్తుచేసారు. ముఖ్యంగా రైతుల వ్యవసాయ మౌళిక సదుపాయాలకు మద్ధతుగా ఈ నిధిని రూపొందించినందున వాటిపై దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. తద్వారా వ్యవసాయోత్పత్తులను పెంచుకొని మార్కెటింగ్ చేయడం ద్వారా తీసుకున్న రుణాలు సద్వినియోగం కావడమే కాకుండా ఉపాధికల్పన జరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ పథకం క్రింద పంటలు పండించమే కాకుండా అవసరమైన గొడాములను కూడా సిద్ధం చేసుకోవాలని సూచించారు. నాబార్డ్ డి.డి.ఎం మిళింద్ చౌషాల్కర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆత్మ నిర్బర్ భారత్ కార్యక్రమం క్రింద 1 లక్ష కోట్ల రూపాయలను వ్యవసాయ మౌళిక సదుపాయల నిధిని ప్రకటించిందని, రైతులకు వ్యవసాయ మౌళిక సదుపాయాలకు మద్ధతుగా ఈ నిధిని రూపొందించినట్లు వివరించారు. ఇందులో పంట కోత నిర్వహణ మౌళిక సదుపాయాల కోసం ఆచరణీయ ప్రోజెక్టుల కోసం మధ్యస్థ %--% దీర్ఘకాలిక రుణ సదుపాయాన్ని సమీకరించడం, వ్యవసాయ ఆస్తులను సృష్టించడం జరుగుతుందని చెప్పారు. ఈ పథకం 2020-21 నుండి 2029-30వరకు అమల్లో ఉంటుందని అన్నారు. ఈ రుణాల చెల్లింపునకు గరిష్టంగా రెండేళ్లు వ్యవధి ఉంటుందని,సబ్సిడీ కూడా అధికంగా ఉంటుందన్నారు. స్వచ్ఛంధ సంస్థలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి, యల్.డి.ఎం జి.వి.బి.డి.హరిప్రసాద్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి డి.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్, ఏ.పి.ఎం.ఐ.పి పథక సంచాలకులు ఎ.వి.యస్.వి.జమదగ్ని, ఆత్మ పథక సంచాలకులు కె.కృష్ణారావు, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ డా. డి.చిన్నంనాయుడు, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు బి.శ్రీనివాసరావు, ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి.వి.ప్రసాద్, ఉద్యానవన అధికారి పి.స్వాతి, జిల్లా సహకార అధికారి ఎ.వి.రమణమూర్తి, పలు స్వచ్ఛంధ సంస్థల సంచాలకులు, ముఖ్య కార్యనిర్వహణాధికారులు యం.ప్రసాదరావు, యన్.సన్యాసిరావు, పడాల భూదేవి, కైలాస్ సాహు, ఆర్.శర్వాణి, బి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభలో కొనసాగుతున్న గందరగోళం
### సభ్యుల సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా విపక్షాలు వాకౌట్

దిల్లీ: రాజ్యసభలో వ్యవసాయ రంగ బిల్లుల ఆమోదం సందర్భంగా నెలకొన్న గందరగోళ పరిస్థితులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఎనిమిది మంది సభ్యుల సస్పెన్షన్‌ను నిరసిస్తూ విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. మరోవైపు ఆదివారం కొంతమంది విపక్ష సభ్యులు తన పట్ల అనుచితంగా ప్రవర్తించారంటూ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ ఒకరోజు నిరాహార దీక్షకు దిగారు. ఈ పరిణామాలన్నింటిపై స్పందించిన ఛైర్మన్ వెంకయ్యనాయుడు సభ్యులను సస్పెండ్ చేయడం తమకూ ఇష్టం లేదన్నారు. వెంటనే విపక్షాలు సభకు రావాలని కోరారు.

**సస్పెన్షన్ ఎత్తివేసే వరకు వాకౌట్...**

వ్యవసాయ బిల్లుల ఆమోదం సమయంలో సభ్యుల ప్రవర్తన అనుచితంగా ఉందంటూ వారిపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని విపక్షాలు వ్యతిరేకించాయి. వెంటనే వారిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశాయి. అలాగే ప్రైవేట్ వ్యక్తులు రైతుల నుంచి కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) కంటే తక్కువకు పంటను కొనుగోలు చేయొద్దన్న నిబంధనను బిల్లులో చేర్చాలని కోరాయి. ఎం.ఎస్.స్వామినాథన్ కమిటీ నివేదిక ఆధారంగానే ఎంఎస్‌పీ అందించాలని డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్లను పరిష్కరించే వరకు వరకు సభను బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తూ వాకౌట్ చేశాయి. ప్రభుత్వం వీటికి అంగీకరించకపోతే వర్షాకాల సమావేశాల్ని పూర్తిగా బహిష్కరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

సభ్యుల ప్రవర్తన తీవ్ర ఆవేదన కలిగించింది...

బిల్లులపై చర్చ సందర్భంగా విపక్ష ఎంపీలు ప్రవర్తించిన తీరు తనకు తీవ్ర ఆవేదన కలిగించిందని డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ సింగ్ అన్నారు. తనపట్ల అనుచితంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ ఒకరోజు నిరాహార దీక్షకు దిగుతున్నట్లు ప్రకటించారు.

ఈ మేరకు ఛైర్మన్‌కు లేఖ రాశారు. సభలో జరిగిన పరిణామాలు నన్ను తీవ్రంగా బాధించాయి. నేను మానసిక వేదనకు గురయ్యాను. గత రెండు రోజులుగా నాకు నిద్ర కూడా పట్టడం లేదు. ప్రజాస్వామ్యం ముసుగులో విపక్ష సభ్యులు హింసాత్మకంగా వ్యవహరించారు. ఛైర్మన్ స్థానాన్ని బెదిరించేందుకు యత్నించారు. ఇలాంటి చర్యల వల్ల సభా గౌరవానికి ఊహించలేనంత నష్టం వాటిల్లింది. రూల్ బుక్‌ను చించివేసి.. నా పైకి విసిరారు.

కొంతమంది బల్లలపై ఎక్కి నిలబడ్డారు. నన్ను అనుచిత పదజాలంతో దూషించారు. ఇదంతా నాకు పదే పదే గుర్తొస్తుంది. నిద్ర పట్టడం లేదు'' అంటూ లేఖలో హరివంశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

### రాష్ట్ర మంత్రి దేవుళ్ళను కించపరిచారని

# బీజేపీ నాయకులు ఫిర్యాదు



భీమునిపట్నం : రాష్ట్ర మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) హిందూ మత విశ్వాసాలను అగౌరవ పరుస్తూ దేవుళ్ళ ను కించపరుస్తూ రెచ్చగొట్టేవిధంగా చేసిన వ్యాఖ్యలు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి-జనసేన 3వ వార్డు కార్పోరేటర్ అభ్యర్థి కంటుభుక్త సునీత, 3మండలాల బిజెపి కో ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు అదేవిధంగా బిజెపి అధ్యక్షులు లయన్ డాక్టర్ సత్తరవు వాయునందనరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కొడాలి వెంకటేశ్వరరావు పబ్లిక్ సర్వెంట్ అయి ఉండి హిందూ దేవతా మూర్తులపై టి.వి మాధ్యమం గా దుర్భాష లాడుతూ వాఖ్యలు చేయడం బాధాకరమనీ అన్నారు. వేరేమతం వాళ్లు వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లి సంతకం పెట్టకపోతే ఆ గుడి అపవిత్రం అవుతుందా, ఆంజనేయ స్వామి చేయి విడగొడితే ఆంజనేయ స్వామి గుడికి పోయేదేమీలేదు, ఆ గుడికి వచ్చే నష్టమేమీ లేదు అది ఒక బొమ్మ అని అవహేళనగా మాట్లాడినట్లు ఆ అంశాలలో పేర్కొన్నారు. హిందూ మనోభావాలను దెబ్బ తీసేవిధంగా మాట్లాడడంపై భారతీయ శిక్షాస్మృతి ప్రకారం 295,295ఎ,153ఎ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదు లో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 2వ వార్డు ఉమ్మడి అభ్యర్థి గనివాడ పార్వతి, రాజ్ పురోహిత్ కుమార్, కె.రాజారావు, పి.భరత్ కుమార్, ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అవగహన ద్వారానే వ్యాధి నివారణ సాధ్యం



### జివియంసి జోన్-4 సహాయక వైద్యాధికారి రాజేష్

కంచరపాలెం : ప్రజలు అవగహన ద్వారానే వ్యాధులు నివారణ సాధ్యమని జీవీఎంసీ జోన్-4 సహాయక వైద్యాధికారి రాజేష్ అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 50 వ వార్డు పరిది అంబెడ్కర్ నగర్ తదితర ప్రాంతల్లో మంగళవారం స్థానిక ప్రజలకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం మానవ నిర్లక్ష్యం వలనే సీజన్ వ్యాధుల భారిన పడుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు పరిశరాలు పరిశుభ్రతతో పాటుగా వ్యక్తి గత శుభ్రత పై దృష్టి సారిం చడం వలన మాత్రమే వ్యాధుల భారిన పడకుండా ఉండొచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు మలేరియా, డేంగ్యూ దోమలపై అప్ర మత్తంగా వుండాలని చిన్నపాటి ఆరోగ్య సమస్య ఎదురైన తక్షణం వైద్యులను సంప్రదించాలని సూచించారు.

అనంతరం సీజన్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ ముద్రించి ఉన్న కరపత్రా లను స్థానికులకు అందజేశారు. కార్యక్రమంలో వార్డు శనేటరి ఇనస్పెక్టర్ చిట్టిబాబు పారిశుధ్య కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

# సచివాలయ పరీక్షలకు మూడవరోజు 76శాతం హాజరు



విశాఖపట్నం : సచివాలయాల్లో నియామ కాలకు మంగళవారం రాత పరీక్షలకు 76 శాతం అభ్యర్థులు హాజరయ్యారు. మంగళ వారం పరీక్షలకు 13,374 మంది హాజరు కావలసి వుండగా 10,186 మంది హాజరుకాగా, 3,188 మంది హాజరు కాలేదు. ఉదయం పరీక్షలకు 8,468 మందికి 6,384 మంది (75 శాతం) హాజరవగా 2,084 మంది హాజరు కాలేదు. మధ్యాహ్నం పరీక్ష లకు 4,906 మందికి 3,802 మంది (77 శాతం) హాజరవగా 1,104 మంది హాజరు కాలేదు. పరీక్షకు హాజరైన అభ్యర్థులలో కోవిడ్ వచ్చిన వారు ఎవరు లేరు. స్క్రైబ్ లో ఉదయం ఇద్దరు, మధ్యాహ్నం 14 మంది పరీక్షలు రాశారు.

# డాక్టర్ శ్యామల మృతిపై విచారణ జరిపించాలి



అనకాపల్లి : కొయ్యూరు మెడికల్ ఆఫీసర్ గా పనిచేసిన డాక్టర్ శ్యామల అనుమాన స్పద మృతి దర్యాప్తు జరిపించాలని ప్రజా సంఘాలు డిమాండ చేసాయి. మంగళవారం ప్రజా సంఘాల ప్రతినిధులు కశింకోటలో జరిగిన నిరసన కార్యక్రమకంలో మాట్లా డుతూ 48 రోజుల క్రితం తాళ్లపాలెం వద్ద ఉన్న, పోలవరం కాలువలో మళ్ల శ్యామల సేవమై తేలిం దన్నారు.

హత్య చేయబడ్డారని కుటుంబ సబ్యులు చేస్తున్న ఆందోళనను పోలీసులు పట్టించు కోకపోవడం అన్యాయమన్నారు. వెంటనే దర్యాప్తు జరిపించాలన్నారు. సిబిసిఐడితో విచారణ చేయించాలన్నారు. లేకుంటే ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. గౌరీ సంఘం ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బొట్టా చిన్ని యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మదర్ ఛారిటబుల్ ట్రస్ట్ కు పదివేల విరాళం



సబ్బవరం : మండల కేంద్రంలో ఉన్న మదర్ చారిటబుల్ ట్రస్ట్ కు పది వేల రూపాయలు మేజర్ పంచాయతీ వైసీపీ అభ్యర్థి డి.పద్మావతి ఇచ్చారు. మదర్ ఛారిటబుల్ ప్రస్తుత ఛైర్మన్ వి.సత్య గంగరాజుకు డాక్టరేట్ వచ్చినందునకు ఆయనను మంగళవారం ట్రస్ట్ కార్యా లయంలో డి.పద్మావతి శాలువా కప్పి సన్మానించారు. అంతే కాకుండా ట్రస్ట్ గత ఆరు సంవత్సరాలుగా ప్రజలకు చేస్తున్న సేవలకు గాను పదివేల రూపాయలు చెక్కును ట్రస్ట్ సభ్యులకు కె.సూర్య నారా యణకు అందచేశారు. ఈ సందర్భంగా ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ట్రస్ట్ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ చైతన్య, తారకేశ్వరి, రమేష్, చిట్టం లక్ష్మి, డి.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

### ద్రోణంరాజు శ్రీనివాసరావు త్వరగా కోలుకోవాలని

# కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పూజలు



విశాఖపట్నం : 38వవార్డు లో వి.యమ్.ఆర్.డి.ఎ ఛైర్మన్ గౌరవనీయులైె ద్రోణంరాజు శ్రీనివాస్‌రావు ఆరోగ్యం బాగో లేనందున 38వ వార్డు వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు అందరం కలిసి ద్రోణంరాజు శ్రీనివాస్ ఆరోగ్యం బాగోవాలి అని త్వరలో మనతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి అని మనకి అండగా ఉండాలి అని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం లో 108 కొబ్బరి కాయలు కొట్టడం జరిగింది, తరువాత చర్చ్ కి వెళ్లి ఫాదర్ తో ప్రార్ధనలు చేయించారు. దాని తరువాత యాసీన్ బాబా దర్గాకి వెళ్లి నమాజ్ చేయడం జరిగింది. తరువాత కోటవీధి దర్గా దగ్గిర పేదవాళ్ళు కి శ్రీనివాస్ పేరు మీద భోజనాలు పంచడం జరిగింది. పై కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొదిలపటి ఉమా మహేశ్వరరావు , జోన్-3 టి. ఎల్. ఎఫ్ ప్రెసిడెంట్ బెహరా వెంకటరత్నం, 38వవార్డు ప్రెసిడెంట్ ఎస్.సన్యాసిరావు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆదిలు, వల్లి శ్రీనివాసరావు, పెదగడ బాబ్జి, కోసూరు కిరణ్, సురేష్, వాసు, కడియం ప్రసాద్, అయ్యప్ప, పిల్ల అప్పారావు, రాము, కోట రమేష్ రాజు, సతీష్, అరుణ, నాగమణి, తులసి, మంగ, సాయి బెహరా శ్రావణి, తోలడా రాజు, బాబీ వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లాలం కొండడు వర్ధంతి వేడుకలు



అచ్యుతాపురం : మండలంలో భోగాపురం గ్రామంలో లాలం కొండడు మొదటి వర్ధంతి వేడు కలు ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. లాలం కొండడు వర్ధంతికి కుమారులు వైసిపి జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు (రాము), లాలం పైడి కొండ, లాలంనాయుడు ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన జ్ఞాపకార్ధంగా కుటుంబ సభ్యులు సహకారంతో గ్రామంలో పేదలకు 300 చీరలు, 100 దుప్పట్లు పంచి పెట్టారు.

### రైతు లాభాల బాటలో

# నడవాలన్నదే మోడీ ఆశయం

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కె.వి.రమణ**



విశాఖపట్నం : రబీ పంటలపై 6శాతం వరకు మద్దతు ధర పెంచినందుకు నరేంద్ర మోడీకి, మరియు కేంద్ర వ్యవసాయ శాఖ మాత్యులు నరేంద్ర సింగ్ తోమర్ కు ధన్యవాదములు తెలియచేసిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కె.వి. రమణ. ఈ విధమైన కనీస మద్దతు ధర పెంచి మోడీ ఆధ్వర్యంలో కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం వలన, ప్రతిపక్షం చేస్తున్న తప్పుడు ప్రచారానికి 'చెక్' పెట్టినట్లు అయ్యింది అని తోమర్ అన్నారు. ప్రస్తుతానికి గోధుమలకు, బార్లీకి, కందులకు, ఆవాలకు, మసూర్ దాల్ కు, కుసుమలకు పెంచినట్లు తెలియజేశారు. ఇప్పటికే గత ఆరేళ్లుగా ఎంఎస్పీ '7 లక్షలు కోట్లు' కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని, ఇది క్రయ విక్రయాలకు బాగా సహాయపడి, రైతులు లాభాల బాటలో నడవాలన్నదే మోడీ ఆశయం అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కె.వి.రమణ అన్నారు.

# 12 లీటర్ల సారా స్వాధీనం

### - నలుగురు నిందితులు ఆరెస్ట్



అచ్యుతాపురం : మండలంలో మల్లవరం గ్రామంలో నాటుసారా తయారుచేస్తున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ జి లక్ష్మణరావు తన సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 12 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, సారా తయారుచేస్తున్న నలుగురు నిందితులను ఆరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ జి లక్ష్మణరావు మాట్లాడుతూ సారా తయారు చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మాధవధార రహదారిపై వ్యర్థాలు తొలగింపు



కంచరపాలెం : జివియంసి 51 వ వార్డు పరిధి మాధవధార శ్రీ మాధవస్వామి దేవాలయం కి వెళ్ళే దారిలో ఎప్పటి నుంచో పేరుకు పోయిన వ్యర్థాలని మంగళవారం జీవీఎంసీ పారిశుధ్య కార్మికులు తొలగించారు.

ఈ మేరకు మాధవధార శ్రీ మాధవస్వామి దేవాలయం కి వెళ్ళే దారిలో వ్యర్థాలు పేరుకుపోయాయని వైసీపీ వార్డు కార్పోరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ జీవీఎంసీ జోన్ -4 అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళారు. దీంతో స్పందించిన జీవీఎంసీ జోన్ -4 సహాయక వైద్యధికారి రాజేష్ నేత్రుత్వంలో పారిశుధ్య సిబ్బంది వ్యర్థాలను తొలగించారు.

### కోవిడ్ బాధితుల పర్యవేక్షణకు

# డిజిటల్ వేదిక

విశాఖపట్నం : కోవిడ్ తో పోరాడుతున్న రోగులు పర్యవేక్షణకు, ఆసుపత్రులు , వైద్యుల భద్రతకు కోవిడ్ 19 రిమోట్ పేషెంట్ మానిటరింగ్ డిజిటల్ ప్లాట్ ఫాం ప్రారంభించనున్నట్లు విగోకేర్ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ శేఖర్ చెనుపాటి చెప్పారు. ప్రముఖ హెల్త్ టెక్ సంస్థ విగోకేర్ ఆధ్వర్యంలో విశాఖ, విజయవాడ, హైదరాబాద్ జిల్లా లో డిజిటల్ వేదిక పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్ చెనుపాటి మాట్లాడుతూ ప్రపంచంను కుదిపేస్తున్న కోవిడ్ నియంత్రణ పై నిరంతరం పోరాటం జరుగుతోంది అన్నారు. ఈ నేపథ్యంలో కోవిడ్ బాధితుల సంరక్షణ కు, వైద్యుల, ఆసుపత్రులు పర్యవేక్షణకు సహాయపడేలా క్లోడ్ ఆధారిత ఇ- హెల్త్ వికోగేర్ సర్వీస్ ప్రొవైడర్ అందుబాటులోకి తెచ్చింది అన్నారు. ఇది కోవిడ్ పేషెంట్ లకు దిక్సూచి గా పనిచేస్తుంది అన్నారు. ఈ డీజిటల్ వ్యవస్థ ద్వారా రోగి హృదయ స్పందన, శ్వాసకోశ వ్యవస్థ ఊపిరితిత్తులు గుండె పనితీరు బట్టి వైద్యం అందించే ఏర్పాటు చేశారు అన్నారు. విగోకేర్ ద్వారా కోవోడ్19 కి వ్యతిరేకంగా పోరాటం చేయడం తో పాటు రోగికి, వైద్యుడు కి అనుసంధానం గా పనిచేస్తుంది అన్నారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్ఇఆర్/18-19/288(A)**

1. నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం వద్ద ఎమ్‌వైయు విభాగపు 80 టన్నులు మరియు 10 టన్నుల జెస్సాప్ ఇఎల్ఎల్ క్రేన్ల స్ట్రక్చరల్, మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ అంచనా కొరకు సేవలు అద్దె కొరకై ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా సీలు చేసిన డిజిటల్ టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు **WWW.DEFPROC.GOV.IN** వెబ్‌సైటు నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ఆన్‌లైను టెండరు డాక్యుమెంటుతో ధరావతు జమ నిమిత్తము ఏదేని జాతీయబ్యాంకు నుంచి తీసిన **రూ.70,800/-**ల డిమాండు డ్రాఫ్టును జత చేయవలెను.
3. ప్రి-బిడ్డు సమావేశము : **29 సెప్టెంబరు 2020/1030 గం.లకు ఎమ్‌వైయు విభాగము** వద్ద బిడ్డర్లు తమ ప్రతినిధులను పంపగలరు. ప్రి-బిడ్డు సమావేశమునకు వ్రాతపూర్వకంగా, అధికారికంగా ధృవీకరించబడిన ప్రతినిధులు సదరు తేది మరియు సమయమున సమావేశమునకు హాజరు కాగలరు.
4. పేర్కొనబడిన ఐటమ్ యొక్క టెండరింగుకు సంబంధించి ఏవేని సందేహాలున్నచో **MYP-ENCNDV@NAVY.GOV.IN** మెయిల్ చేయగలరు. మరియు సాంకేతిక విషయాలపై సందేహాలు ఉన్నచో ఎమ్‌వైయు విభాగమును టెలిఫోన్ నెం.0891-2816444 పై సంప్రదించగలరు.
5. సీలు చేసిన ఆఫ్‌లైను టెండర్లు **"MYP"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా సదరు కార్యాలయానికి **10 అక్టోబర్ 2020 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0043/2021** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను సంపాదకీయం

## కష్టం నేర్పిన క్రమశిక్షణ

'మేధో చర్చలు లేదా, హేతుబద్ధత ద్వారా క్రమశిక్షణ రాదు. కష్టకాలంలో మాత్రమే అది అలవడుతుంది' అన్నాడు మహాత్మా గాంధీ. 'స్వాతంత్ర్యం అంటే స్వీయ క్రమశిక్షణ పాటించడం, స్వచ్ఛందంగా చట్టబద్ధ పాలనను ఆమోదించడం' అని కూడా గాంధీ బోధించాడు. 'కరోనా కష్టకాలం'లో వినాయక చవితి పండుగను అత్యంత క్రమశిక్షణతో జరుపుకున్నందుకు తెలంగాణ ప్రజలు అభినందనీయులు. కరోనా సందర్భంగా సామూహిక కార్యక్రమాలు చేపట్టవద్దని, ఇళ్ళలోనే జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి ప్రజలు సానుకూలంగా స్పందించారు, స్వచ్ఛందంగా అమలు చేశారు. ఇది తెలంగాణ సమాజం మనో నిబ్బరతనే కాదు, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ద్వైదీభావన లేదనే వాస్తవాన్ని కూడా ఎత్తి చూపుతున్నది.

గణేశ నవరాత్రి ఉత్సవాలు వచ్చాయంటే చాలు భాగ్యనగరంతో సహా తెలంగాణవ్యాప్తంగా ఎంత కోలాహలం ఉంటుంది! ప్రత్యేకించి యువకులు, పిల్లలు సమష్టిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటారు. కానీ ఈ వినాయక చవితినాడు కాలనీలలోనే కాదు, అపార్ట్‌మెంట్‌లలో కూడా పిల్లలు గుమిగూడకుండా జాగ్రత్తలు పాటించారు. స్వాతంత్ర్య సమరంలో ప్రజలలో సమష్టి స్ఫూర్తి రగిలించి కదలిక తేవడానికి గణేశ్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మహారాష్ట్రలో ప్రారంభమైన ఈ ఉత్సవాలను అతి సులభంగా తెలంగాణ సమాజం స్వీకరించడానికి కారణం ఇక్కడి ప్రజల స్వభావమే. బతుకమ్మ, దసరా వంటి ఏ పండుగనైనా సామూహికంగా జరుపుకోవడం తెలంగాణ ప్రజల అలవాటు. పండుగల సందర్భంగా ఫలహారాలు ఇచ్చిపుచ్చుకుంటారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొంటారు. కలివిడి సంస్కృతి ఇంత బలంగా నాటుకుపోయిన సమాజం ఇప్పుడున్న క్లిష్ట పరిస్థితిని అర్థం చేసుకొని నిబ్బరంగా ఇంటికే పరిమితమై పండుగ జరుపుకోవడం విశేషమే.

సంస్కృతీ సంప్రదాయాలు నెలకొనడం వెనుక సమాజ అవసరాలు, హేతుబద్ధత ఉంటాయనే అవగాహన ఉన్నప్పుడు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా నడుచుకోవాలనే స్పృహ కూడా ఏర్పడుతుంది. కరోనా ఇంకా మనలను వెంటాడుతూనే ఉన్నది. మనం అవలంబించే స్వీయ క్రమశిక్షణే కరోనాను అంతం చేయగల ఏకైక ఆయుధం. ప్రజలు ఇదే రీతిలో క్రమశిక్షణను పాటిస్తూ ఉంటే కరోనా జాడ లేకుండా పోతుంది.

బతుకమ్మ, దసరా పండుగలు ఎంతో దూరంలో లేవు. సమాజమంతా నియమబద్ధంగా ఉండి అతి తొందరగా కరోనా వైరస్‌ను నిర్మూలిద్దామంటూ దీక్ష బూనాలి. బతుకమ్మ, దసరా, దీపావళి మొదలుకొని పండగలన్నీ మళ్ళీ సామూహికంగా మరింత సంబరంగా జరుపుకొనే మంచి రోజులు త్వరలోనే వస్తాయని ఆశిద్దాం.

## చంద్రుడిపైకి వ్యోమగాములు.. 2024లో నాసా ప్రాజెక్టు

హైదరాబాద్: చంద్రుడిపైకి మళ్లీ వ్యోమగాములను నాసా పంపనున్నది. దీనికి సంబంధించిన ప్రణాళికలను నాసా వెల్లడించింది. చంద్రుడిపైకి 2024లో వ్యోమగాములను పంపనున్నట్లు నాసా చెప్పింది. దీని కోసం 28 బిలియన్ల డాలర్లు ఖర్చు చేయనున్నారు. దీంట్లో 16 బిలియన్ల డాలర్లను కేవలం చంద్రుడిపై దిగే మాడ్యూల్‌కు ఖర్చు చేయనున్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఈ ప్రాజెక్టుకు టాప్ ప్రియార్టీ ఇచ్చారు. కానీ దానికి ఉభయ సభల అనుమతి దక్కాల్సి ఉంది.

ఆర్టెమిస్ మిషన్ ద్వారా మానవులను చంద్రుడి మీదకు పంపనున్నట్లు నాసా అడ్మినిస్ట్రేటర్ జిమ్ బ్రిడెన్‌స్టైన్ తెలిపారు. చంద్రుడిపై దక్షిణ ధ్రువం వైపు వెళ్లనున్నట్లు ఆయన వెల్లడించారు. మూన్ మిషన్ కోసం మూడు విభిన్న ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని, ఇద్దరు వ్యోమగాములను చంద్రుడిపైకి పంపుతామని, దాంట్లో ఓ మహిళా వ్యోమగామి కూడా ఉంటుందని ఆయన తెలిపారు. ఓరియన్ వెసల్ ద్వారా ఆ వ్యోమగామి నింగిలోకి వెళ్లనున్నది.

మానవరహిత ఆర్టెమిస్ 1 వ్యోమనౌకను 2021లో ప్రయోగించనున్నారు. కొత్త తరహా ఎస్ఎల్ఎస్ రాకెట్ ద్వారా ఈ ప్రయోగం నిర్వహిస్తారు.

## ఎయిర్ పోర్టు జోన్ సి.ఐ గా సి. హెచ్ ఉమాకాంత్




విశాఖపట్నం : ఎయిర్ పోర్టు జోన్ సి.ఐ గా సి.హెచ్ ఉమాకాంత్ ను నియమిస్తూ పోలీసు ఉన్నతాధికారులు ఉతర్వులు జారీచేశారు. ప్రస్తుతం ఎయిర్ పోర్టు జోన్ సి.ఐ గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ ఇలియాజ్ మహమ్మద్ ను వి.ఆర్ .లో వుంచారు.

కాగా ప్రస్తుతం వెస్ట్ సర్కిల్ ట్రాఫిక్ సి.ఐ గా విధులు నిర్వహిస్తున్న ఉమాకాంత్ గతంలో 1 " పోలీస్ స్టేషన్ సి.ఐ గా 2014 నుండి 2019 సి.ఐ గా విధులు నిర్వహించారు .

అనంతరం వెస్ట్ సర్కిల్ ట్రాఫిక్ సి.ఐ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు . అంతకుముందు శ్రీకాకుళం విజిలెన్స్ లో విధులు నిర్వహించిన ఆయన విజయనగరం, సాలూరులో ఎస్ .ఐ గా బాధ్యతలు నిర్వర్తించారు.

## పేదలకు ఉచిత బోర్లు

**- 28న ప్రారంభించనున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి**

**- రాష్ట్ర పౌర సంబంధాల, సమాచార శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్**

విజయవాడ, సెప్టెంబరు 22, 2020 : వైఎస్ఆర్ జలకళ పథకం ద్వారా రాష్ట్రంలోని సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం ఉచితంగా బోర్లు ఏర్పాటు చేస్తుందని, రైతులకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే ఈ పథకాన్ని సీఎం జగన్‌మోహన్ రెడ్డి గారు ఈ నెల 28న సచివాలయంలో ఆన్ లైన్ ద్వారా ప్రారంభిస్తారని రాష్ట్ర పౌర సంబంధాల, సమాచార శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి గారు తెలిపారు. తన పాదయాత్రలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు కళ్లారా చూసి ముఖ్యమంత్రి గారు సన్న, చిన్నకారు రైతులను ఆదుకోవడంతో పాటు వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ఎన్నికల మ్యానిఫెస్టో అయిన నవరత్నాల్లో ఉచిత బోర్లు పథకాన్ని చేర్చారని కమిషనర్ తెలిపారు.రైతులకు ప్రయోజనం చేకూర్చే ఉచిత బోర్ల హామీని వైఎస్ఆర్ జలకళ పథకం ద్వారా చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు కమిషనర్ వెల్లడించారు. ఉచిత బోర్లకు సంబంధించి అవసరం ఉన్న, అర్హులైన వారు ఆన్ లైన్ ద్వారా గానీ, గ్రామ సచివాలయాల ద్వారా గానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత ప్రమాణాల ప్రకారం దరఖాస్తులు పరిశీలించిన పిమ్మట, హైడ్రోజెలాజికల్ & జియోఫిజికల్ సర్వే, సాధ్యాసాధాల ఆధారంగా ఉచిత బోర్లు పనులు ప్రారంభిస్తారని కమిషనర్ పేర్కొన్నారు.



వైఎస్ఆర్ జలకళ పథకం కోసం రైతు దరఖాస్తును సమర్పించిన తర్వాత, దరఖాస్తు స్టేటస్ ను రైతులకు వారు ఇచ్చిన మొబైల్ నంబరుకు ఎప్పటికప్పుడు SMS ద్వారా తెలియజేస్తామని కమిషనర్ తెలిపారు..

వైఎస్ఆర్ జలకళ పథకం పర్యవేక్షించడానికి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ కూడా అభివృద్ధి చేశామని, దరఖాస్తుదారుడు దరఖాస్తు చేసిన నాటి నుంచి పని పూర్తి అయిన తరువాత కాంట్రాక్టర్లకు చెల్లింపుల వరకు పూర్తి పారదర్శకంగా ఉంటుందని కమిషనర్ చెప్పారు.

## అక్టోబర్ 31న ఏషియన్ హెల్త్ కేర్ సమిట్



విశాఖపట్నం : రాష్ట్రంలో లాక్‌డౌన్ కోవిడ్ -19 సమయంలో వైద్య రంగం నుండి ప్రజలకు విశిష్ట సేవలు అందించిన ప్రముఖ వైద్యులకు ఏషియన్ బిజినెస్ కాన్ఫెడరేషన్ నుంచి ఏషియన్ హెల్త్ ఎక్సెలెన్స్ అవార్డులను ప్రదానం చేయనుంది. విశాఖ నగరంలో అక్టోబర్ 31న నిర్వహించు ఏషియన్ హెల్త్ కేర్ సమిట్ లో భాగంగా ఈ అవార్డుల ప్రధానోత్సవం జరుగుతుంది.

దీనికి సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) నేడు 'ఏబీసీ' ఆర్గనైజేషన్ చైర్మన్ గంటా స్వామి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, రాష్ట్రంలో వివిధ రంగాలకు చెందిన వైద్యులను గుర్తించి అన్ని జిల్లాల నుంచి వైద్యులను ఆహ్వానించి వారి సేవలకు అవార్డులను ప్రధానం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సన్ మీడియా గ్రూప్, ఫ్లెమింగో క్రియేషన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు గంటా స్వామి పేర్కొన్నారు.

## కవి సమయం

### మనిషి ప్రవర్తన

మంచి మనస్సు ఆలోచనా ధోరణి
సమాజ శ్రేయస్సు, పరుల హితం
పరోపకారం, క్షమాగుణం
సహనం, సర్వజీవ సమానత్వం
సాత్విక ప్రవర్తన, మితభాషణం
సజ్జన సాంగత్యం, ప్రేమతత్వం
సత్పురుషుల ఆలోచనా తత్వం
మనందరికీ స్ఫూర్తిదాయకం
కోరికలను నియంత్రించుకోవడం
అరిషడ్వర్గాలను లోబరుచుకోవడం
మానవసేవే ప్రధాన కర్తవ్యంగా
ముందుకు సాగడం అవశ్యం

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : అధిక అశ్వయుజ; తిథి: సప్తమి రా.1.49; జ్యేష్ఠ రా.12.29; ఉ.వ.7.00ల 8.31.

**బుధవారం 23-09-2020**

**మేషం** : ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసి వస్తుంది. బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి.

**వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

**మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు.

**కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసుకుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి.మీ స్థోమ తకు మించిన వాగ్దానాల వల్ల ఇబ్బందుల ఎదుర్కొంటారు.

**సింహం** :పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసు కోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది.

**కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు.

**తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది.

**వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగి పోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్ట మవుతుంది. సభలు, సమావేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.

**ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.

**మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు.

**కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయులకు పనిభారం అధికమవుతుంది.

**మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది. ప్లీడర్లకు తమ క్లైయింట్‌లు తీరు ఇబ్బందులకు గురిచేస్తుంది. సోదరీ, సోదరుల మధ్య ఏకీభావం కుదరదు.రాజకీయ పార్టీల నాయకులకు ఒక స్థాయి పెరుగుతుంది.

## యుగాలు విలువలుచాటే యాగాలు

### సంకీర్తన



**యాగాల్లో రకాలు...**
**అశ్వమేధ యాగం,**
**సర్ప యాగం,**
**రాజసూయ యాగం,**
**పుత్రకామేష్టి యాగం,**
**శ్వజిత్ యాగం, వరుణయాగం.**

యజ్ఞం లేదా యాగం ఒక విశిష్టమైన హిందూ సంప్రదాయం. భారతదేశంలో పురాణకాలం నుంచి వివిధ రకాలైన యజ్ఞాలు జరిగాయి. దేవతలకు తృప్తి కలిగించం యజ్ఞం లక్ష్యం. సాధారణంగా యజ్ఞం అనేది అగ్ని (హోమం) వద్ద వేదమంత్రాల సహితంగా జరుగుతుంది. ఇందుకు అనుబంధంగా అనేక నియమాలు, సంప్రదాయాలు ఉన్నాయి. అగ్ని హోత్రం అనేది యజ్ఞంలో ముఖ్యమైన అంశం యజంలో ఒకటిగాని అంతకంటే ఎక్కువగాగాని హోమాగ్నులు ఉంటాయి. ఆ అగ్నిలో నెయ్యి,పాలు ధాన్యం, వంటివి పోస్తుంటారు.

**అశ్వమేధ యాగం :**

అశ్వమేధ యాగం వేద కాలం నుంచి వస్తున్న రాజ సాంప్రదాయాలలో అతి ముఖ్యమైనది. ఈ యాగము వివరముగా యజుర్వేదములో చెప్పబడినది. ఋగ్వేద ములో గుర్రపు బలి గురించి, శ్లోకాలలో కొంత ప్రస్తావన ఉన్నా, యజుర్వేదములో చెప్పినంత వివరముగా చెప్పబడిలేదు. గాయత్రీ పరివార్ 1991 నాటి నుంచి జంతు బలి లేకుండా, అశ్వ మేధ యజ్ఞాన్ని ఆధునిక శైలిలో నిర్వహిస్తున్నారు. అశ్వమేధ యాగాన్ని కేవలం రాజ వంశానికి చెందిన వారు మాత్రమే చేయాలి. ఈ యాగం ఉద్దేశ్యం ఇరుగు పొరుగు దేశాల రాజ్యాల పై ఆధిపత్యాన్ని తెలుపడం తమ రాజ్యం యొక్క గొప్పతనాన్ని చాటుకోవడం. ఈ యాగంలో దృడంగా ఉండే 24 నుంచి 100 సంవత్సరాల మధ్య వయసు గల మేలు జాతి మగ గుర్రాన్ని మాత్రమే వాడతారు. గుర్రాన్ని మంత్ర జలంతో శుద్ధి చేశాక, ఋత్వికులు దాని చెవిలో మంత్రాలను పఠిస్తారు. ఎవరైనా ఈ గుర్రాన్ని ఆపబోయే వారికి శాపాలను ఇస్తూ, ఒక కుక్కను చంపి సంకేతికంగా శిక్షను తెలియచేస్తారు. ఆ తర్వాత గుర్రాన్ని ఒక సంవత్సరరకాలం (కొంతమంది అర్థ సంవత్సర కాలమని చెపుతారు) యధేచ్ఛగా తిరగడనికి ఈశాన్య దిశగా వదిలేస్తారు. ఈ గుర్రాన్ని సూర్యునితోనూ, సూర్యుని సాంవత్సరిక గమనముతోనూ పోలుస్తారు. అశ్వము శత్రు రాజ్యంలో సంచరిస్తే నిర్వాహకుడు ఆ శత్రు రాజ్యాన్ని ఆక్రమించుకుంటాడు. గుర్రాన్ని ప్రతీ ఆపద, ఇబ్బందుల నుంచి కాపాడడానికి తోడుగా రాజ కుమారులు కాని సేనాధిపతులు గాని ఉంటారు. నిర్వాహకుని ఇంట్లో ఈ గుర్రం తిరిగే కాలంలో యజ్ఞ యాగాదులు జరుపుతారు.

గుర్రం తిరిగి వచ్చాక మరికొన్ని ఆచారాలను పాటిస్తారు. మరి మూడు గుర్రాలతో ఈ అశ్వాన్ని బంగారు రథానికి కాడి వేసి కట్టి ఋగ్వేదాన్ని పాటిస్తారు. ఆ తర్వాత గుర్రాన్ని స్నానమాడించి, మహారాణీ, తన పరిచారకులు గుర్రాన్ని నేతితో అభ్యంగనమాచరిస్తారు. మహారాణీ ముందు కాళ్లను, పరిచారకులు కడుపు భాగాన్ని, వెనుక కాళ్లను అభ్యంగనమాచరిస్తారు. అశ్వము తల, మెడ, తొకలను బంగారు ఆభరణములతో అలంకరిస్తారు. నిర్వాహకుడు గుర్రానికి రాత్రి నైవేద్యాన్ని సమర్పిస్తాడు. ఆ తర్వాత గుర్రాన్ని, ఒక కొమ్ములులేని మగ మేకను, ఒక గోమృగాన్ని (అడవి బర్రె)ని అగ్ని గుండానికి దగ్గరగా బలి పీఠానికి కట్టి వేస్తారు. ఇంకా 17 జంతువులను గుర్రానికి కడతారు. ఇంకా చాలా పెంపుడు అడవి జంతువులను (ఒక వ్యాఖ్యాత ప్రకారం మొత్తం 609 జంతువులు) వేర్వేరు బలి పీఠాలకు కట్టి వేస్తారు.అప్పుడు ఆ గుర్రాన్ని బలి చేస్తారు.

## ఈనెల 26న మణి భూషణ్
# 'దివ్య క్షేత్రం' పర్యాటక చిత్రం విడుదల



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ అండ్ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి నిర్వహణలో రాబ్ ఫిలింస్ ఇంటర్నేషనల్ వారి టీవీ టూరిజం ఛానల్ నిర్మించిన చిత్రం 'దివ్య క్షేత్రం' గత ఏడాది ప్రపంచ పర్యాటక దినోత్సవ 2019 వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రతిభ పురస్కా రాల్లో ఉత్తమ పర్యాటక చిత్రం అవార్డును అందుకున్న ఈ చిత్రాన్ని ఈనెలలో జరగబోయే ప్రపంచ పర్యాటక దినోత్సవం 27 -9 -2020 సందర్భంగా చిత్ర దర్శకుడు రాష్ట్ర అవార్డు గ్రహీత మణి భూషణ్ 26వ తారీఖున ప్రపంచ పర్యాట కులకు కనువిందు చేయడానికి టీవీ టూరిజం ఛానల్ లో విడుదల చేస్తున్నట్టు తెలిపారు.ఈ చిత్రం విజయనగరం లో వెలసిన సుమారు 1000 సంవత్సరాల పూర్వం నిర్మించిన అతి పురాతన దేవాలయం శ్రీశ్రీశ్రీ మన్నార్ రాజ వేణు గోపాల స్వామి దివ్య క్షేత్రం మీకు దృశ్య కావ్యంగ మలచి పర్యాటకుల మదిలో ఒక గొప్ప అనుభూతిని కలిగించే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక టెంపుల్ టూరిజం లో భాగంగా ఈ చిత్రాన్ని రూపొందించామని, ఈ చిత్ర నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన డాక్టర్ మోటూరు సతీష్‌కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రానికి పనిచేసిన కెమెరా శివ చరణ్, కిశోర్, ఎడిటింగ్ నీరజ భూషణ్, నిర్మాత ఆదిత్య భూషణ్, వాయిస్ ఓవర్ ఆదిత్య అండ్ అనూష, రచన, దర్శకత్వం మణిభూషణ్ నిర్వహించారు. ఈ చిత్రం మన దేవాలయాల విశిష్టతను తెలియపరుస్తుందని ఈ ప్రపంచ పర్యాటక దినోత్సవానికి ఇది పర్యాటకులకు కానుకని ఈ చిత్రాన్ని 26న టీవీ టూరిజం ఛానల్ చూసి ఆదరి స్తారని ఈ సందర్భంగా కోరారు.

# పిల్లలపై దాడులు దారుణం
## సీఆర్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం



విశాఖపట్నం : ఇటీవల మధురవాడ మారిక వలస లో ఇద్దరు చిన్నారులను స్థానికులు అనుమానాస్పదంగా తాళ్ళతో కట్టి దండనలకు పాల్పడిన వ్యవహారం మరిచిపోక ముందే, నేడు బుచ్చిరాజు పాలెంలో 8 ఏళ్ల బాలుడిని దొంగ తనం నెపంతో తాళ్ళతో కట్టి నిర్బంధించి గాయా లొచ్చేల కొట్టడం విచారక రమని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం అన్నారు,మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ,ఇటీవల నగరంలో బాలలపై జరుగుతున్న దాడులును నిశితంగా గమనించి నట్లయితే ఓ పథకం ప్రకారం జరుగుతున్నట్లుగా భావించాల్సి వస్తోందని అన్నారు,ఇవి బాలల హక్కులను పూర్తిగా ఉల్లంఘించినట్లుగానే భావిస్తున్నామని అన్నారు. ఈ దాడులకు పాల్పడినట్టు భావిస్తున్న వారిపై పోలీసు శాఖ తో పాటు సంబంధిత వివిధ శాఖల అధికారులు సీరియస్ గా తీసుకోవాలని వివిధ సెక్షన్ ల క్రింద త్వరితగతిన కేసులు నమోదు చేయాలని, నిందితు లకు శిక్షలు అదే స్థాయిలో పడాలని డిమాండ్ చేశారు. చిన్న పిల్లల కేసులు కదా అని చిన్నగా చూసి, దాడులను చేసేవారిని విడిచి పెట్టేస్తే, ఉపేక్షించ బోమని సీఆర్పీఎఫ్ రాష్ట్ర శాఖ,దాడుల ఆధారాలతో జాతీయ బాలల హక్కుల కమీషన్ తో పాటు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం,హోం శాఖ మంత్రి మేకతోటి సుచరిత తో పాటు పోలీసు డి.జి.పి,నగర పోలీసు కమీషనర్ ల దృష్టికి తీసుకెళ్ళి బాలలకు,వారి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు సీఆర్పీఎఫ్ పోరాటం చేస్తుందని అన్నారు.

## ఎంపి మాధవి ఆరోగ్యంపై
# ఫోన్ చేసిన సీఎం వైయస్.జగన్

కొయ్యూరు : వర్షాకాలం పార్లమెంట్ సమావేశాల కోసం ఢిల్లీకి వెళ్లిన అరకు ఎంపి గొడ్డేటి మాధవి పార్లమెంట్ ఆవరణలో నిర్వహించిన కరోనా పరీక్షల్లో పాజిటివ్ రావడంతో ఢిల్లీలోని ఏఐఐఎంఎస్ ఆసుపత్రిలో చేరిన విషయం అందరికి తెలిసిందే. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎంపి మాధవికి నిన్న రాత్రి ఫోన్ చేసి మాధవమ్మా నీ ఆరోగ్యం ఎలా ఉంది తల్లి అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే హాస్పిటల్లో అందుతున్న సేవలపై, ఎంపి తీసుకుంటున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. నువ్వు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నా తల్లి అని స్వయంగా ముఖ్యమంత్రి గారే ఇంత శ్రద్ధగా నా ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకోవడం నా అదృష్టమని ఎంపి మాధవి ఆనందం వ్యక్తం చేశారు.



సీఎంతో ఎంపీ మాధవి

# పాస్టర్ లకు గొడుగులు పంపిణీ



భీమునిపట్నం : భీమిలి పాస్టర్ ఫెలోషిప్ (బిపీఎఫ్ఎస్) ఆధ్వర్యములో 50 మంది సేవకులకు గొడుగులు పంపిణీ చేశారు. భీమిలి యోగ సెంటర్ వద్ద వున్న పాస్టర్ పి జాషువా చర్చ్ యందు నెలవారీ ఫెలోషిప్ సమావేశం లో బీపిఎఫ్ఎస్ అధ్యక్షులు కార్యదర్శి డాక్టర్ డి జే మోహన్ కుమార్ పి ఎమ్ జాకబ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ బైబిల్ లోని సందేశాలను అందించారు. అనంతరం పాస్టర్లు జాన్ కాంతయ్య జాన్ ఏ రావు పను ఘనముగా శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమములో లీగల్ అడ్వైజరు పి.ఏ.నాయుడు పాస్టర్లు టి సంతోష్ పాల్ జాన్ బెనుని పీ ఎస్ ప్రసాద్ జాషువా దానియేలు కాళ్ళ భాస్కర తదితరులు పాల్గొన్నారు.

# గౌలిగ్రామంలో గ్రానైట్‌కు వ్యతిరేకంగా తీర్మానం
## జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వంతల నాగేశ్వరరావు



అనంతగిరి : అరకు లోయ నియోజకవర్గం, డుంబ్రిగూడ మండలం, కించుమండ పంచాయతీ గౌలి గ్రామంలో గ్రానైట్ క్వారీ విషయమై గ్రామపంచాయతీ ప్రజలతో మాట్లాడి ఈ గ్రానైట్ క్వారీకి అనుమతి ఇవ్వకూడదని డుంబ్రిగూడ మండలం తహసీల్దార్‌ను జిల్లా ఎస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి వంతాల నాగేశ్వరరావు, స్థానిక మాజీ సర్పంచ్ బోయిన పొత్తి, మాజీ ఎంపీటీసీ సాకెరి అర్జున్, సిపిఎం నాయకులు పోతురాజు, గ్రామపెద్దలు పైడితల్లి, పాటినాయుడు మరియు మూడు గ్రామాల ప్రజలు క్వారీ పై వ్యతిరేకంగా తీర్మానం చేయడం జరిగింది.

# ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

భీమునిపట్నం : విశాఖపట్నం అల్లిపురం కి చెందిన ఆటో డ్రైవర్ కిలారి నర్సింహమూర్తి మృతి చెందినట్లు భీమిలి సీఐ జి. శ్రీనివాసరావు చెప్పారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం రెండు రోజులు క్రితం భీమిలి కి వచ్చిన నర్సింహమూర్తి తిరిగి విశాఖ ఆటో లోవెళ్తుండగా బీచ్ రోడ్డు లో సెల్ఫ్ ఎక్స్ డెంట్ అయి గాయాలయ్యాయి.

కాగా స్థానిక ఆసుపత్రి కి వచ్చి ట్రీట్ మెంట్ తీసుకున్నాడు. అయితే గాయాలు పెద్దవి కావటంతో కేజిహెచ్ వెళ్లాలని ఆసుపత్రిలో చెప్పడంతో బయటకు వచ్చి కేజీహెచ్ కి వెళ్ల లేదు.కనీసం ఇంటికి కూడావెళ్ల లేదు. దాంతో కుటుంబ సభ్యులు పోలీసులకు కనపడడం లేదని పిర్యాదు చేశారు.ఈ నేపద్యంలో మంగళ వారం ఉదయం ఎగువ పేట ముఖ ద్వారం వద్ద ఒక ఇంటి ముందు. చనిపోయి కనిపించాడనీ సిఐ చెప్పారు. తలకి దెబ్బ తగలడంతో మతి స్థిమితం కోల్పోవడం వల్ల ఎక్కడకి వెళ్ళ లేక మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి కొడాలి నాని పై చర్యలు తీసుకోవాలంటూ
# పోలీస్ స్టేషన్లో బీజేపీ నాయకులు ఫిర్యాదు



చోడవరం ఎస్ఐ మునాఫ్ కు ఫిర్యాదు చేస్తున్న స్థానిక బీజేపీ నాయకులు

చోడవరం : హిందూ మత విశ్వాసాలకు వ్యతిరేకంగా మాట్లాడిన రాష్ట్ర మంత్రి కొడాలి నాని పై చర్యలు తీసుకోవాలంటూ చోడవరం పోలీస్ స్టేషన్ లో స్థానిక బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మునాఫ్ కు ఫిర్యాదు అందజేశారు. అనంతరం స్వయంభూ గౌరీశ్వర స్వామి ఆలయం ఆవరణలో గల అభయాంజనేయ స్వామి కి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దేవరపల్లి నరసింహారావు (చంటి), టౌన్ అధ్యక్షులు పోతల శ్రీను, ఎర్రం శెట్టి గోపి, దొడ్డి శ్రీను, సిరిపురపు రాము, జనసేన నాయకులు గుంటూరు మురళి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప ద్వారా హౌసింగ్ పొందిన లబ్ధిదారులను
# ప్రభుత్వం ఆదుకోవాలి : గంటా నూకరాజు



భీమునిపట్నం : రాజీవ్ గృహకల్ప ద్వారా హౌసింగ్ పొందిన లబ్ధిదారులను ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి భీమిలి నియోజకవర్గ కోర్ కమిటీ మెంబర్, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2006 - 2007 ప్రాంతలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ గృహకల్ప ప్రాజెక్టుకి శ్రీకారం చుట్టారని, అందులో భాగంగా భీమిలి మున్సిపాలిటీలో ఉన్న లబ్ధిదారుల కోసం నేరళ్లవలస కోలనీలో స్థలం కేటాయించి అనుకున్నట్లు గానే పూర్తి చేశారని కానీ లబ్ధిదారులకు తగిన ఇండ్లు కేటాయించి నప్పటికి నేటివరకు ఎవరూ మౌలిక వసతులైన కరెంట్ గాని, వాటర్ సప్లయ్ గాని, రవాణా సదుపాయం లేదని అదేవిధంగా సదరు హౌసింగ్ అప్పటి ప్రభుత్వ అగ్రిమెంట్ ప్రకారం లబ్దిదారుని పేరు మీద బ్యాంకులో రుణం ఉన్నందున, రుణం తీర్చాలని బ్యాంకు నుండి లబ్ధిదారుల పేరుమీద నోటీసులు వస్తున్నాయని, బ్యాంకులకు రుణాలు ఎలా తీర్చాలని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారని లబ్దిదారుల పేరుమీద ఉండే రుణాలను ప్రభుత్వం రుణమాఫీ చేసి ఆదుకోవాలని గంటా నూకరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగుల ఉపాధికి అడ్డుపడితే సహించిదిలేదు

కాకినాడ : జగనన్న చేదోడు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారారూ.10వేలు అర్హుడని అందిచడంతో బార్బర్ షాప్ ను ఇంకా కొంచెం దృఢంగా కట్టుకుందాం అనుకుని పనులు మొదలు పెడుతుంటే కొందరు అడ్డుపడుతూ ఆటంకాలు కల్పిస్తున్నారని దివ్యాంగుల మహా సంఘటన వీరేటి సత్యనారాయణ ఆరోపించారు.జడ్డంగి అన్నవరం గ్రామంలో గత 30 సం॥లుగా రోడ్డు ప్రక్కన ఖాళీ స్థలంలో నిరుపేద నాయీబ్రాహ్మణ వ్యక్తి చిన్న గుడిసెలో బడ్డీ కొట్టు నిర్వహిస్తూ ఉండగా,ఆ బడ్డీ కొట్టు వెనకాల ఉన్న స్థలాన్ని కొనుక్కున్న ఆధిపత్య కులానికి చెందిన ఆసామి మా ఇంటి ముందు మీషాప్ ఏంటి అని కులవృత్తిని అవమానపరిచి అక్కడ నుండి ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. దీనిపై పోలీసు వారికి కోట రాజు ఫిర్యాదు చేయగా అడ్డుపడి తిరిగి పోలీసు స్టేషన్లో కంప్లైంట్ పెట్టి నానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సమస్య నాయకుల, నాయి బ్రాహ్మణుల నాయ కుల దృష్టికి రావడంతో వెంటనే అందరూ స్పందించి జడింగి అన్నవరం వెళ్లి చూసి తగిన సహాయం అందించి షాప్ గోడ నిర్మాణం పూర్తియేవరుకు పర్యవేక్షించి మేమున్నామని భరోసాను కల్పించామన్నారు.

# ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కార్యదర్శికి వినతి



పరవాడ : పరవాడ మండలము ముత్యాలమ్మపాలెంలో గల ప్రభుత్వ భూమిని రక్షించాలని కోరుతూ మంగళవారము స్థానిక కార్యదర్శికి ముత్యాలమ్మపాలెం మాజీసర్పంచ్ బొంది దనలక్ష్మి మరియు బొంది అచ్చిబాబు వినతి పత్రము అందజేశారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలును కాపాడాలని ఈ సందర్భంగా అయన కోరారు.

## ప్రశాంతంగా గ్రామ, వార్డు
# సచివాలయ ప్రవేశ పరీక్షలు

శ్రీకాకుళం : మంగళవారం జరిగిన గ్రామ/వార్డు సచివాలయ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ జె.నివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉదయం 13 కేంద్రాలలోను, రెండవ పూట (మధ్యాహ్నం ) 9 కేంద్రాలలోను సచివాలయ ప్రవేశ పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఉదయం జరిగిన పరీక్షలకు 72 శాతం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 75 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. రెండవ పూట 1434 మంది అభ్యర్థులకు గాను 1071 మంది అభ్యర్థులు హాజరైనారని, 363 మంది అభ్యర్థులు గైర్హాజరైనారని తెలియచేసినారు. ఉదయం ఇద్దరు కరోనా పేషెంట్లు, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు ఒక కోవిడ్ పేషెంట్ హాజరైనట్లు తెలిపారు.

## తహశీల్దార్ బి.వి.రాణిని
## మర్యాదపూర్వకంగా కలిసిన గిరి



పరవాడ : మండలం తహశీల్దారు గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.వి.రాణీ ని విశాఖ స్టీల్ ప్లాంట్ ఐఎన్ టియుసి నాయకులు మంత్రి గిరి ప్రసాద్ మంగళవారము పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు.

# టెక్నికల్ పోస్టులకు అదనపు అర్హతలు
## - జిల్లా కలెక్టర్ జె.నివాస్

శ్రీకాకుళం : రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ నందు టెక్నికల్ అసిస్టెంట్ నియామక పోస్టుల కొరకు అదనపు విద్యార్హతలను చేర్చినట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంట్రాక్ట్ పద్ధతిపై ఏడాది కాలం పాటు పౌర సరఫరాల సంస్థలో పని చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు టెక్నికల్ అసిస్టెంటు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఈ నెల 18న పిలుపునిచ్చిన సంగతి విదితమే. అయితే ఆ పోస్టులకు సంబంధించి గతంలో ప్రకటించిన విద్యార్హతలతో పాటు అదనంగా విద్యార్హతలను చేర్చడం జరిగిందని, ఆసక్తి గల అభ్యర్థులు దీన్ని గమనించాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. గతంలో ప్రకటించిన విద్యార్హతలతో పాటు డిగ్రీ ఇన్ అగ్రికల్చర్ అనుబంధ కోర్సులు అగ్రికల్చర్/ హార్టికల్చర్/ అగ్రికల్చర్ ఇంజినీరింగ్/డైరీ టెక్నాలజీ/ఫారెస్ట్రీ/వెటర్నరీ యానిమల్ /సైన్స్ / ఫుడ్ టెక్నాలజీ /బయో టెక్నాలజీ/ ఫిషరీస్ / సెరీకల్చర్ హోమ్ మరియు కమ్యూనిటీ సైన్స్ / ఫుడ్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ నందు ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు కూడా ఈ పోస్టులకు అర్హులు అని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. గతంలో ప్రకటించిన విద్యార్హతలు కలిగిన వారు లేదా ప్రస్తుతం ప్రకటించిన విద్యార్హతలు ఉన్న అభ్యర్థులు టెక్నికల్ అసిస్టెంట్ పోస్టునకు దరఖాస్తు చేసుకోవచ్చని జె.సి స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే చొరవతో
# సుందరయ్యపేట రోడ్డుకు మోక్షం



అనకాపల్లి : స్థానిక ఎమ్మెల్యే గుడివాడఅమర్ నాథ్ చొరవతో సుందరయ్య పేట గ్రామానికి రహదారి మోక్షం లభించిందని గ్రామ వైఎస్ఆర్‌సిపి నాయకులు బాధపు హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా సుందరయ్య పేట,అచ్చియ్యపేట గ్రామాల రోడ్లు కు మోక్షం లేదని, ఎమ్మెల్యే అమర్ దృష్టికి స్థానికనాయకులు తీసుకువెళ్లడంతో స్పందించిన అమర్ నాథ్ ప్రత్యేక శ్రద్ధతీసుకొని రోడ్లుకు 3 కోట్లు 20 లక్షలు నిధులు మంజూరు చేసి పనులును ప్రారంభించారని, ఈసందర్భంగాఎమ్మెల్యే అమర్‌నాథ్ కు గ్రామస్తులు తరుపున హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# హిందూధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నానిపై చర్యలు తీసుకోండి

పరవాడ : పరవాడ పోలీస్ స్టేషన్ లో హిందూ ధర్మం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కొడాలి నాని పై చర్యలు తీసు కోవాలని కోరుతూ మంగళవారము బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. అలాగే స్థానిక ఆంజనేయ స్వామి గుడి లో మంత్రి నానీ కి సద్బుద్ధి ప్రసాదించాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బిజేపి నియోజకవర్గ కో కన్వీనర్ బొద్దపు వెంకటరమణ, మండల బీజేపీ అధ్యక్షుడు గండ్రెడ్డి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల అప్పారావు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పట్టాభి ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి వెన్నెల నూక రాజు, ఉపాధ్యక్షులు వీరునాయుడు, కార్యదర్శి పిల్లా సతీశ్, సోమునాయుడు, జనసేన నాయకులు మోటూరు సన్యాసినాయుడు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గరుగుబిల్లి సమీపంలో ఉన్న బిడ్జి పనులు పూర్తి చేయండి

## రొంపల్లి రాభ గ్రామస్థులు డిమాండ్



నిలిపివేసిన బ్రిడ్జి పనులు


అనంతగిరి : గరుగుబిల్లి పంచాయతీ గ్రామ సమీపంలో ఉన్న బ్రిడ్జి పనులు పూర్తిగా నిలిపివేశారు బ్రిడ్జి అవతల వైపు అనంతగిరి మండలానికి చెందిన రొంపల్లి పంచాయతీ నుంచి అనంతగిరి మండలకేంద్రంనకు వెల్లాలంటే గరుగుబిల్లి మీదుగా వెల్లాలి బ్రిడ్జి పనిఆగిపోవడంవలన రొంపల్లి పంచాయతీ కుచెందిన ప్రజలు మండల ఆఫీసులలో పనులు నిమిత్తం కొరకు వెళ్లాలన్నా రావాలన్నా నానా తిప్పలు పడాల్సిందే మరియు ఆరోగ్యం బాగా లేకపోయినా గుమ్మకోట పంచాయతీ భీమవరం పిహెచ్ సి రావడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఆయా రెండు పంచా యతీల గ్రామ ప్రజలు తెలిపిన వివరాలు మేరకు ప్రస్తుతం రొంపల్లి పంచాయతీ కరకవలస గ్రామంలో వింత వ్యాధితో గిరిజనులు మృత్యువాత పడుతున్నారు.కనీసం ఆస్పత్రికి వెళ్లాలన్నా వంతెన దాటాల్సిందేనాని తెలిపారు.

ఇప్పటికే మాకు భీమవరం పిహెచ్ సి25 కిలోమీటర్ల దూరం ఉన్నాదని .కనీసం ప్రైవేటు వాహనాల కూడ రాకపోకలకు ఇబ్బందిగా ఉందని ఆవేదన చెందుతున్నారు తక్షణమే అధికారులు స్పందించి గరుగు బిల్లివద్ద బ్రిడ్జి పనులు పూర్తి చేసి రాకపోకలు సౌకర్యం కల్పిస్తారని రొంపల్లి పంచాయతీ ప్రజలు కోరు కుంటున్నారు.

# పుట్టుకతోనే ఎవరూ నాయకులు కాలేరు

## ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆన్‌లైన్ సమావేశంలో జేడీ లక్ష్మీనారాయణ

భీమునిపట్నం : ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆన్‌లైన్‌లో సమావేశంలో ప్రముఖ వ్యాఖ్యాత వి.వి లక్ష్మీనారాయణ (జె.డి) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు పుట్టుకతోనే నాయకులు కారని సమాజంలో నాయకులు తయారు చేయబడతారని అన్నారు. ఎవరైతే వారి చుట్టూ జరుగుతున్న అన్యాయాలను సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి సరైన పరిష్కారం కోసం పాటు పడతారో వాళ్లే నిజమైన నాయకులు అవుతారని అన్నారు. సమాజంలో నిజ జీవిత నాయకుడు అయినటువంటి కె ఐ వరప్రసాద్ రెడ్డి ,షాహిన్ మిస్త్రీ ,డొక్కా సీతమ్మ, రయల్ హార్లిక్, డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు, బిందేశ్వర్ పతక్ ,పయాంగ్ తదితర వారి గురించి ప్రస్థావించారు. ఒక్రిడ్జ్ పాఠశాల ప్రిన్సిపల్ బిజీ బేబీ మాట్లాడుతూ మా ఓక్రిడ్జ్ విద్యార్థులు జేడీ లక్ష్మీనారాయణ వంటి ప్రముఖుల ప్రసంగాలను విని ప్రేరణ పొందడం వారి అదృష్టమని అన్నారు .నవయుగ పాఠశాలగా ఓక్రిడ్జ్ ప్రయత్నం ఏంటంటే ఈ 21వ శతాబ్దపు నైపుణ్యాలను ఇటు వంటి వివిధ అవకాశాల ద్వారా అభివృద్ధి చేయటం అని చెప్పారు. ఒక్రిడ్జి పాఠశాల కల్పించిన



ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఓక్రిడ్జ్ విద్యాసంస్థ అందిస్తున్న అవకాశాలను సేవ చేయటానికి అందిపుచ్చుకుంటూ గ్లోబల్ క్యాంపస్ వైజాగ్ లోని విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా సుమారు ఆరువేల ఏనిమిది వందలకు పైగా నోర్డ్ అంగ్లియా విద్యార్థులతో కలిసి వివిధరకాల క్రియాత్మక అంశాలను నేర్చు కోవడం మరియు ఒకరికొకరు సహకరించు కోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# గొలగాంలో అక్రమ కట్టడాల కూల్చివేత



అనకాపల్లి : మండలంలోని గొలగాం గ్రామంలో సర్వే నెంబర్ 88 లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను మంగళవారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా విఆర్వో రమేష్ మాట్లాడుతూ తహసీల్దార్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలను కూల్చి వేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ శాఖ అధికారులు కట్టుబడి ఉన్నారని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ భూములను ఆక్రమించిన అక్రమ కట్టడాలు నిర్మించిన ఉపేక్షించేది లేదని, తహశీల్దార్ శ్రీనివాసరావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్‌వి అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# గుండుపాలలో పొలంబడి కార్యక్రమం

గొలుగొండ : గొలుగొండ మండలం గుండుపాల గ్రామంలో డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం అనకాపల్లి(డిఆర్‌సి) నుండి ఏడిఏ కె.శ్రీనివాస్ హాజరై పొలంబడి కార్యక్రమం ఏ విధంగా సచివాలయ వ్యవసాయ సహాయకులు నిర్వహిస్తున్నారో పరిశీలించి పొలంబడి రైతులకు పంటల యాజమాన్య పద్ధతులు, పొలంబడి భాగస్వామ్య కార్యచరణ ప్రణాళిక, పంటను ఆశించు మిత్ర పురుగులు, శత్రుపరుగులు యొక్క అవశ్యకత, పురుగు మందులు వాడటం వలన కలుగు దుష్ప్రభావాలు, ప్రస్తుత పంట దశతో ఎటువంటి యాజమాన్య పద్ధతులు పాటించి ఎరువులను వాడవలసిన ప్రకారం వేయుటకు రైతులకు ఈ పొలంబడి కార్యక్రమం తెలియజేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మధుసూధనరావు, ఏఇఒ సురేష్, గ్రామ సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్, వాలంటీర్లు పాల్గొన్నారు.

### అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో

## ఆన్‌లైన్ ద్వారా ఉచిత వైద్య సలహాలు మరియు ఉచిత మందుల కేంద్రం ప్రారంభం

విశాఖపట్నం : అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సిఐటియు జగదాంబ కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా ఉచిత వైద్య సలహాలు మరియు ఉచిత మందులు పంపిణీ కార్యక్రమాన్ని విశాఖ జిల్లా మాజీ వైద్యాశాఖ అధికారి పెంటకోట రామారావు గారు ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన క్యాదర్శి టి.కామేశ్వరరావు గారు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అల్లూరి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ కరోనా కాలంలో ఉచితంగా వివిధ మండలాలకు మందులు కిట్స్ పంపిణీ చేశామని, భవిష్యత్‌లో మరిన్ని మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఏరియా ప్రజలకు దగ్గు, ఒళ్లునొప్పులు, జలుబు, పడిశం జబ్బులకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, శ్రవంత్, ఎం.సంజయ్‌కుమార్, ఎంఆర్‌డి రాజు, ఇంజనీర్ ఆర్.కిరణ్, ఐద్వా నగర నాయకులు ఆర్ఎన్ మాధవి, బి.జగన్ పాల్గొన్నారు.

# పిఆర్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## - ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి : మాడుగుల నియోజక వర్గం పరిధిలోని పిఆర్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని తారువ గ్రామంలో తమ క్యాంపు కార్యా లయంలో మంగళవారం పంచా యతీరాజ్ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ బూడి మాట్లాడుతూ నియోజక వర్గంలో ఇంకా ప్రారంభం కాని పి ఆర్ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. అదే విధంగా గ్రామ సచివాలయం, ఆర్‌బీకె, హెల్త్ సెంటర్ భవనాలను త్వరగా పూర్తి చేయడానికి అధికారులు పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయాల వ్యవస్థను ప్రభుత్వం ఏ లక్ష్యం తో ముందుకు వెలుతుందో ఆ లక్ష్యన్ని నెరవేర్చాలన్నారు. పలు చోట్ల భవనాలు పూర్తి కాక అటు ప్రజలు, సచివాలయం సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ పాలనకు ఆటంకం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ముమ్మరంగా సాగుతున్నాయి పోషకాహార ఉత్సవాలు



నర్సీపట్నం : సరైన పోషకాహారం తీసు కుంటే సరైన భావి భారతాన్ని మనం పొందగలమని అంగన్వాడీ టీచర్లు అన్నారు. పోషకాహార ఉత్సవాల్లో భాగంగా తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించి పుడ్డు కి సంబంధించిన ఎగ్జిబిషన్ చేసి చూపించారు. కార్యక్రమం లో వీఆర్వో సుధ, వెల్ఫేర్ అసిస్టెంట్ వరలక్ష్మి, ఏయన్ యం రాజేశ్వరి, శరభవరం అంగన్వాడీ వర్కర్స్ యన్.మణి, పి.వరలక్ష్మి, యమ్.రమణమ్మ, వరలక్ష్మి, దేవుడమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ డైరీ ద్వారా ఛైర్మన్ రిలీఫ్ ఫండ్ పథకం చెక్కుల పంపిణీ

చోడవరం : విశాఖ డైరీ ద్వారా ఛైర్మన్ రిలీఫ్ ఫండ్ పథకం, భీమ చెక్కులను ఆయా కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేసినట్లు ఏరియా మేనేజర్ జి.రాము తెలిపారు. మండలంలోని నర్సాపురం గ్రామంలో పాల సంఘం వద్ద విశాఖ డైరీ డైరెక్టర్ దాడి గంగరాజు చేతులమీదుగా వీటిని అందజేసినట్లు తెలిపారు. ఛైర్మన్ రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా నరసాపురం, సి భోగాపురం, లక్కవరం, జన్నవరం గ్రామాలకు చెందిన పాడి రైతు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగిందని, చనిపోయిన వారికి బీమా పథకం కింద 3 లక్షల, 70 వేల రూపాయలు, పశు బీమా పథకం కింద 2 లక్షల, 60 వేల రూపాయల చెక్కులను అందజేస్తామన్నారు. డైరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు ఆదేశాల మేరకు, సి ఓ ఓ డాక్టర్ కె.వి ప్రసాద్ సూచన మేరకు వీటిని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పాల సంఘం అధ్యక్షులు ఆడారి వెంకట అప్పారావు, డైరీ ఏరియా సూపర్వైజర్ జి అర్జునరావు, సంఘ కార్యదర్శి బొడ్డేడ వెంకట అప్పారావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ కార్యకర్తలే మత రాజకీయాలు చేస్తున్నారు

## బీజేపీ కొయ్యూరు మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు

కొయ్యూరు : వైసీపీ కార్యకర్తలు, మంత్రులే మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయం చేస్తుందని కొయ్యూరు మండల బిజెపి అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు పునరుద్ఘాటించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి ఒక మంత్రిగా కొనసాగుతున్న కొడాలి నాని హిందు దేవుళ్లను ఉద్దేశించి ఆంజనేయుడి చేయి విరిగితే అది బమ్మ కదా, కనకదుర్గ అమ్మవారి సింహాలు పోతే వాటితో మెడలు, మిద్దెలు కట్టగలమా అదే మాత్రం, అంతర్వేది రథం తీగలబడితే కోటి రూపాయలతో కొత్త రథం తయారు చేస్తాం కాదా అని చెప్పడం చూస్తుంటే మీకు నువ్వులాటగా ఉందా. మార్కెట్ యార్డు చైర్మన్ గారూ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 40వేల దేవాలయాలకు పైగా దహనం అయిసహనంతో ఉన్నామంటే హిందువులు చేతగాని వాళ్లలాగా మీకు కనిపిస్తున్నారా, అంతెందుకు నిన్నగాక మొన్న చింతపల్లిలో శివాలయంలోని విగ్రహం ధ్వంసం అయిందన్నారు. దానిపైనైనా మీ జగన్ ప్రభుత్వం గానీ, పోలీసుశాఖ గానీ దోషులను పట్టుకొనే ప్రయత్నం చేశారో ఇలా నోరు మూసుకుకూర్చుంటే హిందూ దేవాలయాలన్ని కూల్చేసి హిందూ సంస్కృతిని నాశనం చేయాలని చూస్తున్నట్లు అర్ధమౌతుందన్నారు.



మురుకుర్తి అప్పలరాజు

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా యుగంధర్

కొయ్యూరు : విశాఖజిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా పండ యుగంధర్‌ను నియమించారు. యుగంధర్ చేసిన సేవలను గుర్తించి ఈ ఉపాధ్యక్ష పదవిని కేటాయించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గిరిజన ప్రాంతం ఎంతో అభివృద్ధికి నోచుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవానికి కృషి చేస్తూ అభివృద్ధి తన శక్తివంచన కృషి చేస్తానన్నారు. అలాగే ఏజెన్సీ 11 మండలాల్లో విస్తృతంగా పర్యటించి కార్యకర్తల్లో మనోధైర్యం నింపేందుకు పర్యటిస్తామన్నారు.



గతంలో గిరిజన ప్రాంతంలో తారురోడ్డు, మంచినీటి సౌకర్యం, ఇందిరమ్మ ఇల్లు, సిసి రోడ్లు మంజూరు చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. నేటి పాలకుల వల్ల మారుమూల గ్రామాల అభివృద్ధి కుంటుపడు తుందన్నారు. సరైన వైద్యం అందక చాలా మంది మృత్యువాత పడుతున్నారన్నారు. గిరిజన ప్రాంతం ప్రజలను చైతన్యపరిచి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

### చోద్యంలో వైయస్సార్ విగ్రహావిష్కరణ

గొలుగొండ : మహానేత వైయస్సార్ మన రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గొలుగొండ మండలం చోద్యం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మంగళవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్, జిల్లా పార్టీ అధ్యక్షులు సరగడం అప్పలనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తండ్రి ఆశయాలకు అనుగుణంగా తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.



చోద్యం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గణేష్

# అత్యాధునిక వసతులతో ప్రభుత్వాసుపత్రుల నిర్మాణాలను చేపట్టాలి

**రాయచోటి వంద పడకల ఆసుపత్రి, లక్కిరెడ్డిపల్లె యాభై పడకల ఆసుపత్రి అభివృద్ధి నిర్మాణాలపై ఇంజనీరింగ్ అధికారులుతో చర్చించిన చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి**



రాయచోటి : అత్యాధునిక వసతులతో ప్రభుత్వాసుపత్రుల నిర్మాణాలును చేపట్టాలని ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులుకు సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో రాయచోటి వందపడకల ఆసుపత్రి, లక్కిరెడ్డి పల్లె యాభై పడకల ఆసుపత్రి అభివృద్ధి నిర్మాణాలపై ఆయన ఏపి ఎంఎస్ఐడిసి ఈ.ఈ సత్యప్రభాకర్, డిఈ రాజగోపాల్ రెడ్డి, ఏఈలు, హైదరాబాద్ కు చెందిన కె.వి.ఆర్ కన్స్ట్రక్షన్ గుత్తేదారులతో సదరు ఆసుపత్రుల అభివృద్ధి నిర్మాణాలపై శ్రీకాంత్ రెడ్డి సమీక్షించారు. రాయచోటి ఏరియా ఆసుపత్రిని వందపడకల ఆసుపత్రి అభివృద్ధి నిర్మాణాలుకు రూ 23 కోట్లు, లక్కిరెడ్డిపల్లె ఏరియా ఆసుపత్రిని యాభై పడకల ఆసుపత్రి అభివృద్ధి నిర్మాణాలకు రూ 7 కోట్లు నిధులుతో చేపట్టే నిర్మాణపు పనులును ప్రజారోగ్య ప్రమాణాలుతో (ఐపిహెచ్ఎస్) చేపట్టాలని ఆదేశించారు. రాయచోటి వంద పడకల ఆసుపత్రి నిర్మాణాపు పనులలో ఆపరేషన్ థియేటర్లు, ల్యాబరేటరీస్, ఓపి గదులు, రోగులు వేచియుండు హాల్స్, పోస్ట్ మార్టం గది, క్యాంటీన్ తదితర విభాగాల పనులను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో, అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. 1.09 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో, 3 అంతస్తులలో ఈ నిర్మాణాలును చేపట్ట డం జరుగుతుందన్నారు. లక్కిరెడ్డిపల్లె లో కూడా అత్యాధునిక వసతులతో యాభై పడకల ఆసుపత్రి నిర్మాణాలును చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ ప్రాంతాల ప్రజలుకు మెరుగైన వైద్యాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో చేపడుతున్న ఆసుపత్రుల అభివృద్ధి నిర్మాణాలును నాణ్యతగా, ఆహ్లాదకరైన పచ్చని చెట్టును పెంచేలా చర్యలును చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రుల నిర్మాణాల వివరాలును మ్యాపుల ద్వారా చీఫ్ విప్ కు ఇంజనీరింగ్ అధికారులు వివరించారు.ఈ నిర్మాణపు పనులను అక్టోబర్ 2 న ప్రారంభించుటకు చర్యలు చేపడుతున్నామని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనను బట్టి ప్రారంభపు తేదీలలో మార్పు ఉంటుందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# ఈ నెల 26న వర్చువల్ లోక్ అదాలత్



శ్రీకాకుళం : ఈ నెల 26 వ తేదీన వర్చ్యువల్ లోక్ అదాలత్ నిర్వహించ నున్నట్లు జిల్లా జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి.రామకృష్ణ తెలిపారు. మంగళవారం జిల్లా జడ్జి ఛాంబరులో వర్చువల్ లోక్ అదాలత్ నిర్వహణపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సత్వర న్యాయాన్ని అందించు నిమిత్తం కరోనా నేపథ్యంలో న్యాయ సేవాధికార సంస్థ వర్చ్యువల్ (వీడియో కాన్ఫరెన్సు) ద్వారా లోక్ అదాలత్ నిర్వహించ వలసినదిగా హైకోర్టు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. కావున హైకోర్టు ఆదేశాలను అనుసరించి, ఈ నెల 26 న జిల్లా లోని అన్ని కోర్టులలోను వీడియో కాన్ఫరెన్సు ద్వారా లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆ రోజు ఉదయం 10.30 గం.ల నుండి లోక్ అదాలత్ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇనుస్ట్రమెంట్స్ యాక్టు కేసులు, మోటారు యాక్సిడెంటు క్లెయిమ్ కేసులు, ఫ్యామిలీ కోర్టు కేసులు, లేబర్ కేసులు, ప్రభుత్వ భూసేకరణ కేసులు, బ్యాంక్ కేసులు, సివిల్ కేసులు, రెవిన్యూ కేసులు, ఇతర రెవిన్యూ కేసులు, సర్వీస్ మేటర్సు, పాత పెండింగ్ కేసులు మరియు ప్రీ-లిటిగేషన్ కేసులు, రాజీ మార్గం ద్వారా పరిష్కరించు కోవచ్చునని తెలిపారు. జిల్లా కోర్టు మరియు జిల్లాలోని ఇతర కోర్టులలోని న్యాయ సేవాధికార సంస్థ వారు వర్చువల్ ద్వారా కేసులను రాజీచేయడం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కక్షిదారులు సంబంధిత కోర్టులకు తమ కేసులను మెయిల్ చేసుకోవలసి వుంటుందని, ఇరు పార్టీల కక్షిదారులు ఇంటి నుండే తమ కేసులను పరిష్కరించుకునేందుకు ఈ అవకాశాన్ని కలిగించడం జరిగిందని తెలిపారు.

# ఈనెల 27న పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లు పూర్తి

కాకినాడ : పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఈనెల 27 ఆదివారం జరుగుతుందని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందనీ ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ ప్రిన్సిపాల్ సి.ఎస్.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు జరుగుతా యన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఒక గంట ముందుగా ఉదయం 10 గంటలకే హాజరు కావాలన్నారు.హాల్ టికెట్ కొరకు పాలిసెట్ - 2020 వెబ్ సైట్ చూడాలని ప్రిన్సిపాల్ సిఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఆంధ్రా పాలిటెక్నిక్ కాకినాడ జోన్ పరిధిలో 5372 మంది అభ్యర్థుల కొరకు 27 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# వాయిస్ చాట్‌బాట్ లోగోను ఆవిష్కరించిన ఐసీఐసీఐ ఫ్రుడెన్షియల్ లైఫ్

విశాఖపట్నం : ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ కస్టమర్ సర్వీస్ చాట్ బాట్ 'లోగో'ను గూగుల్ అసిస్టెంట్ పై ఆవిష్కరించింది. దీనిద్వారా కంపెనీ పాలసీగ్రహీతలు తమ సమస్యలను అతి సరళమైన వాయిస్ కమాండ్స్ అయినటువంటి ఓకే గుగూల్, ఐ వాంట్ టుస్పీకట్లు ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ లిగో, మే ఐ టాక్ టు ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ లిగో అనడం ద్వారా పరిష్కరించుకోవచ్చు. కృత్రిమ మేథస్సు (ఏఐ) లాంటి డిజిటల్ సాంకేతికతల పై ఆధారపడి తమ ఆవిష్కరణలను విస్తరిస్తున్న కంపెనీ, తమ వినియోగదారుల కోసం అదనపు సౌకర్యంను జోడించింది. లిగో పనితీరును గుగూల్ అసిస్టెంట్కు విస్తరించడమనేది వినియోగదారులు ఇష్టపడే వేదికలపై తాము ఉండాలనే లీనమయ్యే తమ వ్యూహంలో భాగమని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో ఎన్ ఎస్ కణ్ణన్ తెలిపారు. వినియోగదారులు తమ పాలసీల గురించిన సమాచారాన్ని ఇన్ స్టెంట్ గా గుగూల్ అసిస్టెంట్ ను తమ ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్లపై యాక్టివేట్ చేయడంతో పాటుగా తమ పాలసీ నెంబర్, నమోదిత ఫోన్ నెంబర్ను చెప్పడం ద్వారా పొందవచ్చు. ట్రాఫిక్ లో మార్గనిర్దేశనం చేయమని గుగూలను అడిగినంత సులభంగా ఈ వివరాలను పొందవచ్చని పేర్కొన్నారు. భారతీయ ఆంగ్లంతో పాటు, మరో 9 భారతీయ భాషలకూ మద్దతునందిస్తూ ఇది లభ్యమవుతుందని వివరించారు.

# విలువలు కలిగిన నేత తులసీదాసు

మందస : రాజకీయాల్లో నిబద్ధత, నిజాయతీతో విలువలు గల వ్యక్తిగా పేరొందిన వ్యక్తి పీసీసీ అధ్యక్షులు దివంగత మజ్జి తులసీదాసు అని పలువురు వక్తలు అన్నారు. తులసీదాసు సంస్మరణసభ మందసలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా తులసీదాసు జీవితచరిత్ర, పట్టుదలతో రాజకీయాల్లో రాణింపు గురించి చెప్పారు. సర్పంచి నుంచి పీసీసీ స్థాయికి ఎదిగిన వ్యక్తిగా అభివర్ణించారు. బేసి శ్యామసుందరరావు, పైడి పట్టాభిరామయ్య, దుప్పల చలపతిరావు, బి.సంజీవరావు, గుంట కేశవరావు, చక్రపాణి, ఎస్.శ్యామసుందరరావు, ఎస్.మోహనరావు, ఎస్.శంకరరావు పాల్గొన్నారు.

# ప్లాస్మా దానం ఓ పుణ్యకార్యం

**సివైఎఫ్ అంతర్జాతీయ అధ్యక్షులు మూర్తిరాజు**



కాకినాడ : కనబడని దైవం పేరుతో కోట్ల రూపాయలు కానుకగా సమర్పించడం కన్నా కనబడే మనిషి పట్ల మాన వత్వంతో ఆలోచించి సహాయం చేయడం మిన్నా అని క్రిస్టియన్ యూత్ ఫెలోషిప్ అంతర్జాతీయ అధ్యక్షులు రెవ. బి హెచ్. వి. వమూర్తి రాజు సి.వై.ఎఫ్. కార్యవర్గ సమావేశంలో తెలిపారు.కరోన వైరస్ చాలా మంది ప్రాణాలను బలిగొంటుందని, చాలా కుటుంబాలు అనాధలుగా మిగిలి పోతున్నారని ఆవేదన వ్యక్తంచేసారు.బ్రతికుండగానే బ్రతికున్నవారికి సాయం చేయాలన్నారు. కులమతాలకు అతీతంగా ప్లాస్మా దానంచేసి పొరుగువాని ప్రాణం నిలబెట్టాలన్నారు.సి.వై.ఎఫ్. 23వ వార్షికోత్సవ సందర్భంగా రక్తదానం,ప్లాస్మా దానం శిబిరాన్ని నిర్వర్తిస్తున్నామన్నారు. కాకినాడ రూరల్ తిమ్మాపురం ప్రజాహాల్ నందు అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు ఉ.9 గంలకు ఆశక్తి కలిగిన యువతీ యువకులు హాజరై రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలన్నారు.ఇప్పటికీ సి.వై.ఎఫ్.సభ్యులు 169మంది తమపేర్లు నమోదు చేసుకున్నామన్నారు.ఈకార్యక్రమంలో వ్యక్తిగత వికాశం గురించి యువతకు తరగతులు నిర్వర్తించేదుకు గుంటూరు నుండి ప్రొ.ప్రకాష్ విచ్చేయనున్నారని, ఈ శిబిరాన్ని,వార్షికోత్సవాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాద్ తదితర ప్రముఖులు పాల్గొననున్నారు. సి.వై.ఎఫ్. కార్యాలయంలో జరిగిన సమావేశంలో రెవ జాన్. విక్లిఫ్, రెవ.విలియం బ్రెసహం,దూది పాల్ శ్రీనివాసు, నేషనల్ సెక్రటరీ రెవ.కిరణ్ మోసెస్, కూసి సుధాకర్, వారా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండోమెంట్ భూమి ఆక్రమించలేదు

భీమునిపట్నం. : ఎండోమెంట్ భూములు మేము ఆక్రమించ లేదశ్రీతీ మేము అంతా మా సొంత భూములలో నివాసం ఉంటున్నామనీ రైతు వియ్యపు సూరిబాబు అన్నారు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ మేము 1959 సంవత్సరం నుంచి అక్కడే తాము కుటుంబం తో నివాసం ఉంటున్నామనీ,ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. 1959లో మేము కొనుక్కున్న భూమికి సంబంధించిన లింక్ డాక్యు మెంట్స్ తో సహా భూమికి అన్ని డాక్యు మెంట్స్ ఉన్నాయని అన్నారు. మేము నిరక్షరాస్యులై నందున మాకు తెలిసినకాకర్లపూడి కుమార్ వెంకట సత్యనారాయణ రాజుకు జనరల్ పవర్ అట్నొరీ పవర్ అట్నొరీ ఇచ్చామని ఇచ్చిన వారికి గానీ, వైకాపా నాయకులు గానీ ఎటువంటి సంబంధం లేదని .మేము కొనుగోలు చేసిన భూములు మాకు వచ్చేవరకు పోరాటం చేస్తామని తెలిపారు.

# సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

***జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్***



విశాఖపట్నం : అక్టోబరు 4వ తేదిన యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ తెలిపారు. మంగళవారం నాడు స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఈ పరీక్షల నిర్వహణ పై తొమ్మిది మంది రూట్ అధికారులు ,27 మంది వెన్యూ సూపర్ వైజర్లు, 27 మంది స్థానిక తనిఖీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన సివిల్ సర్వీసెస్ పరీక్షలను యు పి ఎస్ సి నిబంధనల ప్రకారం విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. గైడ్ లైన్స్ ను క్షు ణ్ణం గా అధ్యయనం చేసి అమలు చేయాలని కోరారు. ఇద్దరు సీనియర్ ఐ ఎ ఎస్ అధికారులు, యు పి ఎస్ సి తనిఖీ అధికారి పరీక్షలను పర్యవేక్షిస్తారని తెలిపారు. జిల్లాలో 10,796 మంది అభ్యర్థులు 27 కేంద్రాలలో పరీక్ష వ్రాస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాల సూపర్ వైజర్లు , స్థానిక తనిఖీ అధికార్లు,ఇన్విజి లేటర్లు, ఎగ్జామ్ మెటీరియల్ ను తీసుకు వెళ్లడంలోను , పరీక్ష అనంతరం తిరిగి పంపించడంలోను జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని , ఎగ్జామ్ మెటీరియల్ ను పరీక్షా కేంద్రాలకు చేర్చడానికి తిరిగి పోస్టు ఆఫీసు నుండి డిల్లీకి పంపేటప్పుడు ఎస్కార్ట్ ను ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ ను కోరారు. త్రాగునీరు సౌకర్యం కల్పించాలని , పరీక్షా కేంద్రాలను శానిటైజ్ చేయాలని జి.వి.ఎం .సి అధికారులను కోరారు. అంతరాయం లేకుండా విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ఈ పి డి సి ఎల్ ను కోరారు. ఆర్టీసి సంస్థ అక్టోబరు 3,4 తేదీలలో రైల్వే స్టేషన్, ఆర్టీసి కాంప్లెక్స్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. తపాలా శాఖ పరీక్ష అనంతరం మెటీరియల్ ను పంపించేందుకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

కోవిడ్ నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాల వద్ద మాస్క్ లు , శానిటైజర్లు, థర్మల్ స్క్రీనర్లు, పల్స్ ఆక్సీ మీటర్లు, పి పి ఇ కిట్లు అందుబాటులో ఉంచాలని డి ఎం అండ్ హెచ్ ఓ ను కోరారు. జిల్లారెవెన్యూ అధికారి ఆద్వర్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు . అంతకు ముందు జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి పరీక్షల నిర్వహణపై యు పి ఎస్ సి నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ ప్రసాద్, సబ్ కలెక్టర్ ఎన్. మౌర్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మడుతూరులో వైఎస్ఆర్ పొలంబడి




అచ్యుతాపురం : మండలంలో మడుతూరు గ్రామంలో వ్యవసాయాధికారులు మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ విస్తరణాధికారి కె బి సూర్యనారాయణ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు , కీటక , శిలింద్రనాశిని లు అతి తక్కువగా ఉపయోగించి ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చున్నారు.

పొలంబడి క్షేత్రంలో పక్షిస్తావరాలు ఎర్పాటు , వాతావరణ పరిసరాల విశ్లేషణ (ఈసా) ద్వారా 20 % పిలకల కత్తిరింపు , 40 % ఆకు కత్తిరింపులు చేసి రైతులకు చుపించామన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సి హెచ్ సరిత , వాలంటీర్ శ్రీను , రైతులు పాల్గొన్నారు .

# ఓపెన్ స్కూల్ విద్యార్థులను ఉత్తీర్ణులను చేయాలి

విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సార్వత్రిక విద్యా పీఠం నిర్వహించే ఓపెన్ స్కూల్ టెన్త్ మరియు ఇంటర్ పరీక్షలు గురించి ఎటవంటి సమాచారం లేదు.తాజా గా ఏ విధమైన ప్రకటన చేయలేదు . రాష్ట్రంలో కరోనా కేస్ లు మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేక పోతోంది. షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వం ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో ఈ పరీక్షలు నిర్వహించాల్సి వుంది, అయితే లాక్డౌన్ , కోవిడ్ తీవ్రతల దృష్ట్యా ఈ పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ సార్వత్రిక పరీక్షలు రాసే వారిలో ఎక్కువ మంది స్కూల్ డ్రాపౌట్లు , ఆర్థిక కారణాలతో బడి మానేసిన వారు మరికొంత మంది అయితే వీరంతా చిన్న చిన్న వృత్తులు చేసుకుంటూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. చాలా మంది పేదరికంతో బాధ పడుతున్న వారు వున్నారు. ప్రభుత్వం వీరి పట్ల సానుకూల దృక్పథం కనబరచి వీరిని పదోతరగతి వుత్తీర్ణులుగా చేయివలసిందిగా మంత్రి ఆదిమూలం సురేష్ కు ఒక లేఖ రాసినట్లు రైట్ టు ఎడ్యుకేషన్ నగర కన్వీనర్, బాలల హక్కుల వేదిక వ్యవస్థాపకులు బి. హరి వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు.

**ప్రభుత్వం ఇచ్చిన గడువుకు ముందుగానే**

# ప్రభుత్వ భవనాలు పూర్తి చేస్తాము

## పంచాయతీ రాజ్ ఏఈఈ మాణిక్యం



అనంతగిరి : భీంపోలు పంచాయతీ భీంపోలు గ్రామ సచివాలయ భవనం రెండో స్లాబ్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని పంచాయతీ రాజ్ ఏఈఈ మాణిక్యం తెలిపారు.

పని నాణ్యత గురించి ఎప్పటికప్పుడు తనిఖీ చేసి నాణ్యతలో రాజీపడకుండా పనులు చేయిస్తున్నామని ప్రభుత్వం చెప్పిన తేదీ కంటే ముందే సచివాలయం,రైతు భరోసా కేంద్రాలు, ప్రభుత్వానికి అప్పజెప్పడం జరుగుతుందని,

భవనాలు నిర్మాణపనులు పూర్తి చేస్తున్నామని పంచాయతీరాజ్ ఏఈ మాణిక్యం తెలిపారు.

# భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ధర్నా

కాకినాడ రూరల్ : రాష్ట్ర మంత్రి కొడాలి నాని హిందు దేవుళ్ళను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు నిరసిస్తూ జిల్లా భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద తమ నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు. మంగళవారం రమణయ్యపేటలోని భవాని క్యాస్టింగ్ ఎదురుగా ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద భజరంగదల్, బీజేపీ నాయకులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ రూరల్ నాయకులు సలాది శ్రీనివాసు బాబు మాట్లాడుతూ కొడాలి నాని తక్షణం హిందువులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రిగా కొనసాగే హక్కు లేదన్నారు, భజరంగదల్ జిల్లా అధ్యక్షులు గణేష్ కన్నా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కనీసం వార్డ్ నెంబర్‌గా కూడా గెలవలేవని ఎద్దేవా చేశారు.

# కల్పవృక్ష వాహనంపై మలయప్పస్వామి



తిరుమల: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో నాలుగో రోజైన మంగళవారం ఉదయం స్వామివారికి కల్పవృక్ష వాహనసేవ జరిగింది. ఆలయంలోని కల్యాణోత్సవ మండపంలో శ్రీ మలయప్పస్వామి కల్పవృక్ష వాహనంపై తలపాగ, జాటీతో గోవుల గోపన్నగా దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ అర్చకులు వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

కరోనా ప్రభావంతో ఉత్సవాలను అధికారులు ఆలయానికే పరిమితం చేశారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో ఏవీ ధర్మారెడ్డి తదితరులు వాహన సేవలో పాల్గొన్నారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు స్వామివారికి సర్వభూపాల వాహనసేవ జరగనుంది.

## విసిఐసి భూసేకరణ తక్షణం పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్


విశాఖపట్నం : ప్రతిష్టాత్మక ప్రాజెక్టు అయిన విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్ భూసేకరణ పనులను తక్షణం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30వ తేదీ నాటి కల్లా రికార్డ్ వర్క్ పూర్తి కావాలన్నారు. నక్కపల్లి మండలం లోని రాజయ్యపేట, వేంపాడు, చందనాడ, డి.ఎల్. పురం గ్రామాలలో భూసేకరణలో క్షేత్రస్థాయిలో చేపట్టిన చర్యలను గురించి ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. పట్టా భూములు ప్రభుత్వ, దేవాదాయ, డి ఫామ్, ఆక్రమణ భూముల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని ఏవిధంగా సేకరించాలి, నష్ట పరిహారం మొదలైన విషయాలను నిబంధనలను అనుసరించి విపులంగా తయారు చేయాలన్నారు. ప్రస్తుతం రికార్డు సిద్ధంగా ఉన్న భూములను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియ వేగంగా చేసేందుకు అవసరమైతే ఇతర విభాగాల్లో , ఇతర మండలాలకు చెందిన సర్వేయర్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, తాసిల్దార్ లను కూడా డిప్యుటేషన్పై నియమించుకోవాలని సూచించారు. చందనాడ, వేంపాడు గ్రామాలపై పూర్తి దృష్టి సారించాలన్నారు. దేవాదాయ భూములకు సంబంధించి పూర్తి వివరణ ను పొంది ముందుకు వెళ్లాలన్నారు. సేకరించాల్సిన భూములన్నింటికీ వెంటనే అవార్డును పూర్తి చేయాలన్నారు. భూసేకరణ, నష్టపరిహారం విషయంలో ఎటువంటి విమర్శలకు తావివ్వని రీతిలో, రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి, నర్సీపట్నం సబ్ కలెక్టర్ ఎన్. మౌర్య, డి ఆర్ ఓ ఎ. ప్రసాద్, అనకాపల్లి ఆర్డీఓ సీతారామారావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు అనిత, పద్మలత, సూర్యకళ, పైడిరాజు, ఏపీఐఐసీ జెడ్.ఎమ్. నాగేశ్వరరావు, జి.యం., డి.ఐ.సీ. రామలింగరాజు , తాసిల్దార్ వి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# పాండ్రంగి వంతెన నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి

## ఎన్నో ఏళ్ళుగా నలుగుతున్న సమస్యకు ముఖ్యమంత్రి పరిష్కారం

### రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం : పాండ్రంగి వంతెన నిర్మించడం వలన చుట్టు ప్రక్కల గ్రామాల అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడించారు. భీమిలి శాసన సభ నియోజక వర్గంలో పద్మనాభం మండలంలోని స్వర్గీయ అల్లూరి సీతారామరాజు జన్మించిన పాండ్రంగి వద్ద గోస్తనీ నదిపై వంతెన నిర్మిస్తే చుట్టు ప్రక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి మరియు భీమిలి శాసన సభ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డికి లేఖ ద్వారా తెలియజేయగా రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించే పాండ్రంగి వద్ద గోస్తనీ నదిపై వంతెన నిర్మాణానికి 14 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నో ఏళ్ళ నుండి ఈ సమస్య నలుగుతున్నది కాని పాండ్రంగి వంతెన సమస్య పరిష్కారం కావడం లేదని, ముఖ్యమంత్రికి లేఖ వ్రాసిన వెంటనే తక్షణమే



స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి నియోజక వర్గ ప్రజల తరపున ఆయన కృజ్ఞతలు తెలిపారు. వంతెన నిర్మాణానికి 14 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి మంజూరు చేయడం పట్ల పద్మనాభం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# త్వరలోనే డీఎస్సీ 2020




విజయవాడ: డీఎస్సీ- 2018లో ఉత్తీర్ణులైన ఎస్‌జీటీ అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త అందించింది. పెండింగ్‌లో ఉన్న కేసును కొట్టివేస్తూ కోర్టు తీర్పు వెలువడిందన్న విద్యా శాఖా మంత్రి ఆదిమూలపు సురేశ్, ఎస్జీటీ కేటగిరీలో 3524 పోస్టులకు నియామక ప్రక్రియ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. 2203 అభ్యర్థుల వెరిఫికేషన్ పూర్తైందని, మిగిలిన 1321 మంది రికార్డుల వెరిఫికేషన్ నేటితో పూర్తవుతుందన్నారు. బుధవారంలోగా ఎస్ఎంఎస్‌లతో అభ్యర్థులకు సమాచారం అందిస్తామని తెలిపారు. ఈనెల 24న సర్టిఫికేట్ వెరిఫికేషన్, 25, 26 తేదీల్లో మిగిలిన ప్రక్రియ పూర్తి చేసి, 26న అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు త్వరితగతిన నియామక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా స్కూలు అసిస్టెంట్లు ఖాళీలకు భర్తీ ప్రక్రియ కూడా పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలోనే డీఎస్సీ-2020 విడుదల చేస్తామన్నారు. ఈ మేరకు మంగళవారమిక్కడ ఆదిమూలపు సురేశ్‌తో మాట్లాడుతూ డీఎస్సీ 2020కి ఏ అడ్డంకులూ లేవని, పెండింగ్‌లో ఉన్న డీఎస్సీలకు కూడా త్వరలో ఉత్తర్వులు వెలువడతాయన్నారు. టెట్ సిలబస్ కూడా మారుతున్న విద్యార్థుల అవసరాల మేరకు ఆధునీకరించి తయారుచేస్తామని తెలిపారు. ఇక డీఎడ్ కేసు విషయం కోర్టులో వాయిదా పడిందని, ట్రిపుల్ ఐటీకి సంబంధించినంత కార్యాచరణపై రేపు తుది నిర్ణయం తీసుకోనున్నామని పేర్కొన్నారు. రేపు సాయంత్రం ఎస్జీకేటీ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం నిర్ణయం వెలువడుతుందన్నారు. ఇంటర్మీడియట్ విద్యలో ప్రాథమిక విషయాలు వదలకుండా సిలబస్ కుదించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీలపై కూడా త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఇక డౌట్లు క్లియర్ చేసుకోవడానికే స్కూల్స్ ప్రారంభమయ్యాయని, 9,10, ఇంటర్ విద్యార్థులు స్కూలుకు వస్తున్నారన్నారు. అయితే తల్లిదండ్రుల అనుమతితోనే స్కూలుకు రావాలని స్పష్టం చేశారు. అదే విధంగా యాభై శాతం మాత్రమే ఉపాధ్యాయులు స్కూళ్ళకు వస్తారన్నారు. జాతీయ విద్యా విధానంలో ఏపీ ఇప్పటికే ముందుందని, 5౦3౦3౦4 విధానంలో విద్య అమలు చేయనున్న మొదటి రాష్ట్రం మనదేనని హర్షం వ్యక్తం చేశారు. ఇక జగనన్న విద్యా దీవెన కిట్లు ఇప్పటికే స్కూళ్లకు చేరిందన్నారు. అదే విధంగా ఇంటర్ కొత్త కాలేజీలకు అనుమతి ఇచ్చిన తరువాత ఆన్‌లైన్ అడ్మిషన్లు గురించి చెబుతామన్నారు. ఒక్కొక్క ఇంటర్మీడియట్ కాలేజీ బ్రాంచికి 40 సీట్లు మాత్రమే ఇస్తామని తెలిపారు. ఇక కరోనా నేపథ్యంలో ప్రైవేటు స్కూళ్ళు ఎక్కడైనా ఉపాధ్యాయులకు జీతాలు ఇచ్చి ఉండకపోతే చర్యలు తీసుకుంటామని ఆదిమూలపు సురేశ్ వెల్లడించారు.

# రికవరీల్లో రికార్డ్... 24గంటల్లో లక్ష మంది..

## 24 గంటల్లో 75వేల కేసులు, 1053 మరణాలు

దిల్లీ: భారత్‌లో కరోనా వైరస్ మహమ్మారి ఉద్ధృతి కొనసాగుతున్నప్పటికీ.. కోలుకుంటున్న వారిసంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గత మూడు రోజులుగా నిత్యం 90వేలకుపైగా బాధితులు కోలుకొని డిశ్చార్జి అవుతున్నారు. అయితే నిన్న ఒక్కరోజే రికార్డుస్థాయిలో లక్ష మంది(1,01,468) కోలుకున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. దేశంలో కరోనా వైరస్ బయటపడిన తర్వాత ఒక్కరోజు వ్యవధిలో ఈ స్థాయిలో కోలుకోవడం ఇదే మొదటిసారి. దీంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా యాక్టివ్ కేసుల సంఖ్య 9 లక్షలకు పడిపోయింది. తాజా సంఖ్యతో రికవరీ రేటు 80శాతం దాటింది. కాగా మరో 18శాతం యాక్టివ్ కేసులు ఉన్నాయి. మరణాల రేటు 1.6శాతంగా ఉంది. ఇక ప్రపంచవ్యాప్తంగా వైరస్ నుంచి కోలుకుంటున్న వారిలో భారత్‌లోనే ఎక్కువగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ఇప్పటికే స్పష్టంచేసింది.

# రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు శకునిలా తయారయ్యారు

- సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారు
- విశాఖ అభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారు

### వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం : వికేంద్రీకరణ, ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగంగా విశాఖపట్నంలో క్యాపిటల్ రాజధాని ఏర్పాటు చేయడం పట్ల విశాఖ ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబుశకుని లా తయారయ్యారని వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు.

నగరంలోని వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో జరిగిన అభివృద్ధి అంతా వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జరిగిందన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని పరిపాలన వైయస్ జగన్ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను కోర్టుల ద్వారా స్టే తెచ్చుకుని చంద్రబాబు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం ఈ విషయాలన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి చూసి చంద్రబాబు ఓర్వలేక పోతున్నారన్నారు పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందనివ్వకుండా తెలుగుదేశం పార్టీ అడ్డుకుంటున్నారు. చంద్రబాబు ఇలానే వ్యవహరిస్తే రానున్న ఎలక్షన్ లో గతం లో కాంగ్రెస్,కు పట్టిన గతే తెలుగుదేశానికి పడుతుందన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ వైసీపీకి రావటానికి ఎదురుచూస్తున్నాడని వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి రాజశేఖర్ రెడ్డి చేస్తే ఆయన కొడుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దాన్నీ కొనసాగిస్తున్నారు. పరిశ్రమలు రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగింది. ఎవరు ఊహించని విధంగా మంచి పాలన సాగిస్తోంది. అవినీతి పైనా, అభివృద్ధి కార్యక్రమాలు పైన కోర్టులు ఇస్తున్న స్టే లపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి. అవినీతి చేస్తున్నారో వారు స్వేచ్ఛ గా ఉన్నయు న్యాయ వ్యవస్థ ను అడ్డుపెట్టుకొని అభివృద్ధి పథకాలను అడ్డుకుంటున్నారు. సంక్షేమ పథకాలను చంద్రబాబు కోర్ట్ ద్వారా అడ్డుకుంటున్నారు. ఉత్తరాంధ్ర టీడీపీ నేతలు కూడా చంద్రబాబు ను ఛీ కొట్టి వైసీపీ దగ్గరికి వస్తున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణతోనే అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతాయి.

అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలని మూడు రాజధానులను సీఎం జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారు. విశాఖ అభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి టీడీపీ ఓర్వలేకపోతున్నారు. కోర్టులకు వెళ్లి సంక్షేమ కార్యక్రమాలను టీడీపీ నేతలు అడ్డుకుంటున్నారు. టీడీపీ నేతలు చేసిన అవినీతిపై కోర్టులకు వెళ్లి స్టేలు తెచ్చుకుంటున్నారు. న్యాయ వ్యవస్థను అడ్డం పెట్టుకుని సంక్షేమ కార్యక్రమాలకు టీడీపీ నేతలు అడ్డుపడుతున్నారు. ఇప్పటికైనా టీడీపీ తీరు మార్చుకుని అభివృద్ధికి సహకరించాలి. అభివృద్ధికి అడ్డం పడితే టీడీపీ నేతలకు పుట్టగతులు ఉండవు. చంద్రబాబు పద్ధతి మార్చుకోకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావు అన్నారు. కార్యక్రమంలో సుబ్బారావు, శశి కళ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మంత్రి అవంతి ఆరోగ్యం కోసం మృత్యుంజయ హోమం

- సింహాచలం లో ఘనంగా నిర్వహించిన వేదపండితులు
- మరింతగా కోలుకోవాలని నాయకులందరూ పూజలు



సింహాచలం : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆరోగ్యం మరింతగా మెరుగుపడాలని సింహాచలం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ పెద్ద ఎత్తున పూజాది కార్యక్రమంలు నిర్వహించారు.. ఈ సందర్భంగా త్రయంబక నవగ్రహ మృత్యుంజయ హోమం ఘనంగా జరిపించారు. వేద పండితులు వేద మంత్రోచ్చారణలు వల్లిస్తుండగా,, నాయకులందరూ దేవతామూర్తులను స్మరించుకుని హోమంలో పాల్గొన్నారు... పూజా కార్యక్రమాల అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా జరిపించారు... స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కర్రి సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హోమంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పాల్గొని పూజలు చేసారు తదుపరి శ్రీనుబాబు మాట్లాడుతూ కరోనా ప్రారంభం నుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయం గా మంత్రి ముత్తంశెట్టి సుడిగాలి పర్యటనలు జరిపారన్నారు. కరోనా విపత్తు నుంచి ప్రజలను ఆదుకోవడానికి అనేక ప్రాంతాల్లో నిరంతరం పర్యటన లు చేసి నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

మంత్రి ఆరోగ్యం కొంత కుదుటపడిందని త్వరలోనే మరింత ఆరోగ్యంతో ప్రజా సేవకు పునరంకితం కావాలని శ్రీనుబాబు ఆకాంక్షించారు.

వార్డు ఇన్చార్జి ఈటి శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి కోలుకొని తిరిగి ప్రజాసేవకు అంకితం కావాలని తామంతా స్వామి ని కోరుకోవడం జరిగింది అన్నారు. హోమం నిర్వాహకుడు కర్రి సత్తిబాబు మాట్లాడుతూ మంత్రి ఆరోగ్యము మెరుగుపడాలని మృత్యుంజయ హోమం నిర్వహించడం జరిగిందన్నారు.

వార్డు వైసిపి అభ్యర్థి ఎర్ర వరాహ నరసింహము మాట్లాడుతూ త్వరగా మంత్రి కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు బెహరా భాస్కరరావు,, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ నెంబరు ఆశా కుమారి,వార్డ్ అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు గునిశెట్టి శ్రీనివాస్ దాసరి కనకరాజు. లండ శ్రీను..గేదెల మురళీకృష్ణ పలువురు నాయకులు మహిళలు పాల్గొన్నారు. అనంతరం ప్రసాదం వితరణ చేసారు.

# తాగునీటి సరఫరా ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేయండి



విశాఖపట్నం : నగరంలో చేపడుతున్న తాగు నీటి సరఫరా ప్రాజెక్టు పనులను త్వరగా పూర్తి చేయాలని జి.వి.ఎం.సి. కమిషనర్ డా. జి. సృజన ఆదేశించారు. మంగళవారం ఆమె మాధవధార ప్రాంతంలో ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏ.డి.బి) నిధులు రూ.385.66కోట్లతో చేపట్టిన 24-7 మంచి నీటి సరఫరా పథకము పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాజెక్టు పురోగతి గురుంచి గుత్తేదారు సంస్థ ఎన్.సి.సి. వారి తరుపున జనరల్ మేనేజర్ జయశంకర్ మరియు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అవినాష్ కుమార్ పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా జి.వి.ఎం.సి. కమిషనర్ నకు తెలియజేసారు. ప్రాజెక్టు కు సంబందించిన పైపు లైను, రిజర్వాయర్లు, ఇంటి కుళాయి కనక్షన్ల పనితీరుపై జి.వి.ఎం.సి. పర్యవేక్షక ఇంజినీరు కె.వి.ఎన్. రవిని అడిగి తెలుసుకున్నారు. 24%ఇ%7 ప్రాజెక్టు రియల్ టైమును పరిశీలించారు. పద్మనాభపురం పైపె లైన్ నకు సంబందించి కోర్టు వాజ్యముపై సింహాచలం దేవస్థానం ఇ.ఓ. తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. భవనాలపై అమర్చనున్న కాన్సెంట్రేటర్స్ కు సంబందించిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఏ.డి.బి ప్రాజెక్టులకు రావలసిన నిధులపై చర్చించి విడుదలకు కృషి చేస్తామన్నారు. ప్రాజెక్టు పనులు పూర్తీ అయిన ప్రాంతాలలో రహదారి పనులను వెంటనే మొదలుపెట్టాలని కాంట్రాక్టరులను ఆదేశించారు. ప్రాజెక్టులో భాగంగా అమర్చిన ఏ.ఎం.ఐ. మీటర్లు, డి.ఎం.ఏ. ఆర్.టి.వి. పేనల్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక ఇంజినీరు కె.వి.ఎన్. రవి, ఏ. ఇ. రామనాయుడు, ఎన్.సి.సి. జనరల్ మేనేజర్ జయశంకర్ మరియు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అవినాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తాం

న్యూఢిల్లీ : ఏపీలో అణువిద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ వద్ద అణు విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అమెరికాకు చెందిన వెస్టింగ్ హౌజ్ ఎలక్ట్రిక్ కంపెనీతో చర్చిస్తున్నట్లు తెలిపారు. 1,208 మెగావాట్ సామర్థ్యం కలిగిన 6 అణు రియాక్టర్లను ఏర్పాటు చేయనున్నారు. అన్ని రకాల అధ్యయనాల తర్వాతే కొవ్వాడ ప్రాంతాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డ్ సూచించిన అర్హతల ప్రకారమే కొవ్వాడ ఎంపిక జరిగిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com